జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 04, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం






## మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగు గడ్డపైనే పుడతా

6 లో

నెల్లూరు ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు



# వైఎస్ 'వార్'సత్వం!

- వైఎస్ 'వారసత్వ' యుద్ధం
- కుటుంబసభ్యుల మధ్య రాజకీయ కుంపటి
- జగనన్న వైఎస్ వారసుడు కాదంటున్న చెల్లి షర్మిల
- షర్మిలను తండ్రి వారసురాలు కాదన్న జగనన్న
- షర్మిల కట్టుకున్న చీరపైనా జగనన్న వింత వ్యాఖ్యలు
- అసలు షర్మిల వైఎస్‌కే పుట్టలేదంటూ వైసీపీ సోషల్‌మీడియా దుష్ప్రచారం
- సొంత మీడియాలోనే షర్మిల,సునీతపై వ్యతిరేక కథనాలు
- వైసీపీ- కాంగ్రెస్ ప్రచారంలో వైఎస్ ఫొటోలు
- కొనసాగుతున్న పులివెందుల పంచాయతీ
- ఇంతకూ వైఎస్ ఎవరివాడు?
- షర్మిలవైపే వైఎస్ అభిమానులు

(మార్తి సుబ్రహ్మణ్యం)

సహజంగా తండ్రి ఆస్తులపై వారసుల కొట్లాటలు చూస్తుంటాం. ఫలానా ఆస్తి నాది. అది నాకే రాయాలని కుటుంబసభ్యులు వాదులాడుకుంటారు. ఫలానా పవర్‌ప్రాజెక్టు నాకివ్వాలనో.. ఫలానో మీడియా సంస్థల్లో నాకూ వాటాలు కావాలనో.. లేదా తండ్రి సంపాదించిన వందల ఎకరాల్లో, తనకూ వాటా ఇవ్వాలనో పంచాయతీ పెడుతుంటారు. కానీ 'పులివెందుల పంచాయతీ' అందుకు కొద్దిగా భిన్నం.

తనకు తండ్రి ఆస్తులు పంచకుండా, అప్పుమాత్రమే ఇచ్చిన జగనన్నపై విరుచుకుపడుతున్న చెల్లి షర్మిల.. ఇప్పుడు తండ్రి వైఎస్‌కు తానే నిజమైన వారసురాలినని వాదిస్తున్నారు. వైఎస్ ఆశయాలకు తూట్లు పెట్టి, ఆయన వ్యతిరేకించిన బీజేపీతో జతకట్టిన జగనన్న, తండ్రి వారసుడెలా అవుతారన్నది ఆమె ప్రశ్న.


మరి జగనన్న ఊరుకుంటారా? ఆయన కూడా.. నా చెల్లి తండ్రి వైఎస్‌కు ఎలా వారసురాలవుతుంది? పసుపుచీర కట్టుకుని, తండ్రి రాజకీయ ప్రత్యర్థులను కలిసిన చెల్లి తన తండ్రికి ఎలా వారసురాలవుతుందని జనం సాక్షిగానే నిలదీశారు. అయితే అటు అన్న పార్టీ వైసీపీ.. ఇటు చెల్లి పార్టీ కాంగ్రెస్ రెండూ తండ్రి వైఎస్ ఫొటోతోనే ప్రచారం చేస్తున్నారు. మరి వైఎస్ ఎవరివాడు? ఇదీ ఇప్పుడు ఆయన అభిమానుల గందరగోళం.

జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్‌ను తన ఇమేజ్‌తో రాష్ట్రం వరకూ ప్రాంతీయ పార్టీగా మార్చి, దానిని శాసించి- శ్వాసించిన యోద్ధ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వారసత్వంపై, ఇప్పుడు పులివెందుల కేంద్రంగా పంచాయతీ మొదలయింది. ఈ యుద్ధంలో వైఎస్ కొడుకు, ఏపీ సీఎం జగన్-ఆయన

మిగతా.. 2లో

# ఉద్యోగులు, పెన్షనర్లూ.. మిమ్మల్ని వేధించింది ఎవరు?

- మిమ్మల్ని గౌరవించింది ఎవరు?
- ప్రభుత్వ ఉద్యోగులకు టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు లేఖ
- వచ్చే ఎన్నికల్లో ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరుతూ లేఖ



రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు-పెన్షనర్లకు టీడీపీ అధినేత-మాజీ సీఎం చంద్రబాబునాయుడు బహిరంగలేఖ రాశారు. 'మిమ్మల్ని ఐదేళ్ల క్రితం గౌరవించింది ఎవరు? మీ హక్కులు కాపాడింది ఎవరు? రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బంది ఎదుర్కొంటున్నా మీ సౌకర్యాలను కొనసాగించింది ఎవరు? మరి ఈ ఐదేళ్లలో మీకు సక్రమంగా నెలజీతం కూడా ఇవ్వకుండా వేధించింది ఎవరు? పెన్షన్లు ఎప్పుడో ఇచ్చింది ఎవరు? మిమ్మల్ని అవమానించి, ఉద్యోగ సంఘ నేతలపై అక్రమ కేసులు పెట్టించింది ఎవరు? సీపీఎస్ రద్దుపై మిమ్మల్ని మోసం చేసింది ఎవరు? ఆలోచించండి. భయపడకండి. భయం వీడండి. కూటమిని గెలిపించి మిమ్మల్ని వేధిస్తున్న ప్రభుత్వాన్ని గద్దెదించండి" అని పిలుపునిచ్చారు. చంద్రబాబునాయుడు లేఖ పూర్తి పాఠమిదీ..

తేది : 03.05.2024

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్లు, పెన్షనర్లకు లేఖ

ప్రభుత్వ ఉద్యోగులు అంటే ప్రభుత్వంలో భాగస్వాములు. ఎంతో శ్రమించి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించి ప్రజల కోసం, ప్రభుత్వ ఆశయాల సాధన కోసం అంకిత భావంతో పనిచేసే మీ అందరికీ నా వందనం.

నాడు :

ఉద్యోగులు తమ పోస్టింగ్‌లు, బదిలీల కోసం రాజకీయ నాయకుల చుట్టూ తిరగకుండా, వారి గౌరవాన్ని పెంచేందుకు రాష్ట్రంలో మొదటిసారిగా కౌన్సిలింగ్ విధానాన్ని టీడీపీ ప్రభుత్వం తీసుకొచ్చింది. ఉద్యోగులపై పనిభారాన్ని తగ్గించేందుకు వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసింది. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగ ఖాళీలను కూడా భర్తీ చేసింది. విద్యలో నాణ్యత పెంచేందుకు 11 డీఎస్సీల ద్వారా లక్షలాది ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేయడమైనది.

అంగన్‌వాడీ ఉద్యోగుల జీతాలను రూ.4,200 నుండి రూ.10,500కు పెంచింది. ఉద్యోగులకు పండుగ అడ్వాన్సు అందించి, ఉద్యోగ సంఘనాయకులతో స్నేహపూర్వక చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగిన అనంతరం ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉన్నప్పటికీ రాష్ట్ర భవిష్యత్ కోసం కష్టపడి

మిగతా.. 2లో



## బీఆర్ఎస్ అంటేనే బిల్లా రంగా సమితి

- మోదీకి రాష్ట్రంలో ఓట్లు అడిగే హక్కు ఉందా?
- తెలంగాణ నిధుల కోసం కేసీఆర్ ఢిల్లీలో ఎందుకు ధర్నా చేయలేదు?
- కేసీఆర్ బస్సు యాత్ర తిక్కలోడు తిరునాళ్లకు పోయినట్లుంది
- సిరిసిల్ల చేనేత కార్మికులకు కేటీఆర్ 275 కోట్లు ఉద్దెర పెట్టి పోయాడు

సిరిసిల్ల జన జాతర బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి

సిరిసిల్ల,మహానాడు: ఆలస్యం అయినా సిరిసిల్ల వెళ్లాల్సిందేనని వచ్చిన. కరీంనగర్ ఎంపీగా పోటీ చేస్తున్న వినోద్ రావు అపర మేధావి, బండి సంజయ్

మిగతా.. 2లో

## ఇంట్లోనే చెల్లని 'ముద్ర'గడ

- ముద్రగడ ఫ్యామిలీలోనే తిరగని 'ఫ్యాను'
- ముద్రగడపై కూతురు తిరుగుబాటు
- తండ్రిని నమ్మవద్దన్న కూతురు క్రాంతిభారతి
- ఎన్నికల తర్వాత తండ్రిని జగన్ వదిలేస్తారని జోస్యం
- కూతురు తన ప్రాపర్టీ కాదన్న ముద్రగడ
- పిఠాపురంలో పవన్‌కే మద్దతు ప్రకటించిన ముద్రగడ కూతురు
- పిఠాపురంలో తండ్రీకూతుళ్ల యుద్ధం
- తల పట్టుకున్న వైసీపీ

4 లో

"ఒకప్పుడు కాపులకు ఆయన పిలుపే ప్రభంజనం. ఆయన పిలిస్తే తునిలో రైలుపట్టాలకెక్కారు. బోగీలు తగులబెట్టారు. పోలీసుస్టేషన్‌ను తగులబెట్టారు. ఆయన కొట్టమంటే చెంచాలతో కంచాలపై చప్పుళ్లు చేశారు. సొంతకులంపై అంత బలమైన 'ముద్ర' ఆయనది. కానీ అది సొంతింట్లో మాత్రం చెల్లడంలేదు. రాష్ట్రంలోని కాపులందరికీ పెద్దదిక్కుగా ఉన్న ఆయన మాట, సొంత కూతురే వినే దిక్కులేదు. పైగా "మా నాన్న వెళుతున్న దారి తప్పు. మా నాన్నను జగన్ వాడుకుని వదిలేస్తారు. మా నాన్న పవన్‌కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నా.. నా మద్దతు మాత్రం పవన్‌కల్యాణ్‌కే"నని ముద్దుల బిడ్డ కుండబద్దలు కొట్టిన అవమానకర పరిస్థితి. ఇదీ స్వయంప్రకటిత కాపుజాతిపిత ముద్రగడ పద్మనాభానికి పిఠాపురంలో ఉన్న పలుకుబడి.."



## గంజాయి మాఫియాపై వంద రోజుల్లో ఉక్కుపాదం


- ప్రతి కుటుంబానికీ రూ.25 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తాం
- జగన్ పచ్చి అబద్ధాల కోరు
- మద్యపానాన్ని నిషేధించాకే ఓటు అడుగుతానన్నావ్... ఆ మాట ఏమైంది..?
- ప్రకటనల మీద ఉన్న శ్రద్ధ ప్రజలకు మంచి చేయడంలో లేదు
- ప్రకృతి సంపద కొల్లగొట్టి వైసీపీ నాయకులు కోట్లు దోచుకున్నారు
- నాడు-నేడు అంటూ గొప్పలు... ఐదేళ్లలో 7,300 స్కూల్స్ మూత
- కైకలూరును స్మార్ట్ మున్సిపాలిటీగా మారుస్తాం
- జర్నలిస్టులను సైతం వైసీపీ ప్రభుత్వం వేధించింది
- కైకలూరు వారాహి విజయభేరి బహిరంగ సభలో పవన్ కళ్యాణ్

కైకలూరు,మహానాడు: 'ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి రెండు చేతులు జోడించి నమస్కారం పెట్టి ఓటు వేయాలని ప్రజలను

మిగతా.. 4లో

## ఎన్నాళ్లీ కుల,మతాల పేరుతో కుంపట్లు?

- ప్రజల కష్టాలు, కన్నీళ్ల నుంచి వచ్చిందే కూటమి మ్యానిఫెస్టో!
- మేలుకో ఆంధ్రుడా...
- యూనిఫైడ్ పోర్టల్, జాబ్ నోటిఫికేషన్‌తో ఉద్యోగాలు భర్తీచేస్తాం
- చేసిన తప్పుకు జగన్ ను వదిలిపెట్టం...చట్టపరిధిలో చర్యలు తప్పవు
- ముస్లింలు తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు... గుండెల్లో పెట్టుకుంటాం
- నంద్యాల యువగళం సభలో టిడిపి యువనేత నారా లోకేష్



నంద్యాల,మహానాడు: యువగళం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా 3132 కి.మీ.ల పాదయాత్రలో నేనుచూసిన ప్రజల కష్టాలను చంద్రబాబునాయుడు, పవనన్న చెప్పాను, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, వారి కన్నీళ్ల నుంచే కూటమి మ్యానిఫెస్టో తయారైందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,

మిగతా.. 5లో



## అమిత్ షా ఫేక్ వీడియో కేసు నిందితులకు బెయిల్ మంజూరు

హైదరాబాద్,మహానాడు: కేంద్ర హోం మంత్రి అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో ఐదుగురు నిందితులకు బెయిల్ మంజూరు అయ్యింది. ఈ కేసులో టీపీసీసీ సోషల్ మీడియా టీమ్ మెంబర్స్

మిగతా.. 2లో

## రిజర్వేషన్లు రద్దు చేస్తామంటే చెప్పుతో ఉరికించి కొట్టండి

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్



3 లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 04, మే 2024

## అమిత్ షా ఫేక్ వీడియో కేసు నిందితులకు బెయిల్ మంజూరు

(మొదటిపేజీ తరువాయి..)

పెండ్యాల వంశీ కృష్ణ, మన్నె సతీష్, నవీన్, ఆస్మా తస్లీమ్, గీత లను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను ఈ రోజు నాంపల్లి కోర్టులో హాజరు పర్చరగా.. వారికి కోర్టు కండిషనల్ బెయిల్ మంజూరు చేసింది. పది వేల రూపాయల పూచీకత్తుతో బెయిల్ మంజూరు అయ్యింది.

తదుపరి ఆదేశాలు వచ్చే వరకు నిందితులు ప్రతీ సోమ, శుక్ర వారాలు కేసు ఇన్వెస్టిగేటివ్ ఆఫీసర్స్ ముందు హాజరు కావాలని నాంపల్లి కోర్టు ఆదేశించింది..మరోవైపు, ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ పోలీసులు హైదరాబాద్ లోనే మకాం వేశారు. హస్తిన పోలీసులు నిన్నటి నుంచి హైదరాబాద్‌లోనే ఉండిపోయారు. హైదరాబాద్ పోలీసుల అదుపులో ఉన్న ఐదుగురిని అరెస్ట్ చేయాలని ఢిల్లీ పోలీసులు చూస్తున్నట్లు సమాచారం. కేసులో అరెస్ట్ అయిన ఐదుగురిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు రాత్రంతా విచారించారు. ఫేక్ వీడియోకి సంబంధించిన కంప్యూటర్లు, హార్డ్ డిస్కులు, పెన్ డ్రైవ్‌ను హైదరాబాద్ పోలీసులు సీజ్ చేశారు..

## ఉద్యోగులు, పెన్షనర్లూ.. మిమ్మల్ని వేధించింది ఎవరు?

(మొదటిపేజీ తరువాయి..)

పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులను నిరాశ పర్చకూడదని 2015 వేతన సవరణలో 43% ఫిట్‌మెంట్ ఇచ్చాం. రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన అన్ని అర్థిక ప్రయోజనాలను ఏనాడూ వెనుకాడకుండా సకాలంలో అందించిన విషయం మీ అందరికీ తెలుసు. ఎంతటి అర్థిక ఇబ్బందులలో ఉన్నప్పటికీ 1వ తేదీన జీతాలు ఇవ్వడంలో ఏనాడూ వెనకాడలేదు.

**నేడు:**

గత 5 సంవత్సరాలుగా మీరు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను, మీ ఇబ్బందులను నేను కళ్ళారా చూశాను. నెలల తరబడి జీతాలు రాక, ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్యలు చేసుకున్న ఉద్యోగ కుటుంబాల దీనగాధలు చూసి చలించిపోయాను. జీవితాంతం కష్టపడి దాచుకున్న డబ్బులు చేతికందక ఎందరో ఉద్యోగుల పిల్లల చదువులు, పెళ్ళిళ్ళు ఆగిపోవడం వంటి కన్నీటి గాధలు, తమ హక్కుల కోసం ఉద్యమించిన వారిపై పగబట్టి ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలు చూసి సహించలేకపోయాను.

వైసీపీ ప్రభుత్వం IR కన్నా ఫిట్‌మెంట్ తగ్గించి ఉద్యోగుల చరిత్రలో ఎన్నడూలేని విధంగా రివర్స్ పీఆర్సీ ప్రకటించింది. పెన్షనర్లకు అదనపు క్వాంటం పెన్షన్ తగ్గించి వృద్ధుల జీవితాల్లో ఆనందాన్ని దూరం చేసింది.

వారం రోజుల్లో సీపీఎస్‌ను రద్దు చేస్తామని హామీ ఇచ్చి ఆ హామీని తుంగలో తొక్కి ఉద్యోగులను మోసగించడమే కాకుండా వారి ఆత్మహత్యలకు కారణమైంది. విద్యారంగంలో జీవో నెం.117 తీసుకువచ్చి పాఠశాలల విలీ నంతో ఉపాధ్యాయ పోస్టులు రద్దుచేసి, 12,600 పాఠశాలలను ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చింది.

తద్వారా విద్యావ్యవస్థను అస్తవ్యస్తం చేసి విద్యా ప్రమాణాల స్థాయిని దిగజార్చింది. పదవీ విరమణ ఉద్యోగులకు రావలసిన బకాయిలన్నింటినీ 2029లో చెల్లిస్తామని, పెన్షనర్లు ఎంతగానో వేచిచూసే గ్రాట్యూటీ అందుకోకుండా జీవో ఇచ్చింది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశామంటూ వారిని గాలికి వదిలేసింది.

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ అందించి, సకాలంలో జీతాలు, పెన్షన్లు, ఇతర అన్ని ఆర్థిక ప్రయోజనాలను చెల్లించే ఏర్పాటు చేస్తుంది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను వైసీపీ నాయకులు అవమానపరుస్తున్నారు. మేము వచ్చాక వారి గౌరవాన్ని కాపాడుతాం. ఉద్యోగులందరికీ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి స్నేహపూర్వక పరిస్థితులు నెలకొల్పుతాం. నేటి అప్రజాస్వామ్య, నియంతృత్వ పాలనతో గూండాయిజం, ఫ్యాక్షనిజంతో రాష్ట్రం మళ్ళీ 30 ఏళ్ళు వెనక్కివెళ్లిపోయింది.

ఒక్క ఛాన్స్ నినాదాన్ని నమ్మినందుకు రాష్ట్ర భవిష్యత్ అంధకారమైంది. బ్రాండ్ ఇమేజ్ నాశనమైంది. రాష్ట్రం తీరని అప్పుల ఊబిలో కూరుకుపోయింది. మన అందరి కలలు సాకారం కావడానికి, రాబోయే తరాలకు మంచి భవిష్యత్ అందించడానికి, రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకురావడానికి కలసికట్టుగా పని చేద్దాం.

**ఉద్యోగులారా ఆలోచించండి !!**

ఎవరిది ప్రజాస్వామ్యం?
ఎవరిది అప్రజాస్వామ్యం?

ఎవరిది ఉద్యోగుల సంక్షేమ ప్రభుత్వం?
ఎవరిది ఉద్యోగుల అణచివేత ప్రభుత్వం?


భయం గుప్పిట్లో నుంచి బయటకు రండి!
ఆలోచించండి ! చర్చించండి ! చైతన్య పరచండి!

సరైన నిర్ణయం తీసుకోండి !!!
ఓటు వేసే ముందు ఒక్క క్షణం ఆలోచించండి.

**- నారా చంద్రబాబునాయుడు**
**(తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు)**



| స్కీం | వైసీపీ ఇచ్చే ఏడాది లబ్ది | టిడిపి ఇచ్చే ఏడాది లబ్ది |
|---|---|---|
| రైతులకు | రైతు భరోసా - రూ.16,500/ - | అన్నదాత - రూ.20,000/- |
| కౌలు రైతులకు | రైతు భరోసా - రూ.16,500/ - | అన్నదాత - రూ.20,000/- |
| వృద్ధాప్య పెన్షన్లు | రూ.3500/- (2029లో) | రూ. 4000/- (2024 జూన్ నుంచే) |
| దివ్యంగుల పెన్షన్లు | రూ.3500/- (2029లో) | రూ. 6000/- (2024 జూన్ నుంచే) |
| పిల్లలు బడికి వెళ్తే (ఇద్దరు పిల్లలు) | అమ్మఒడి - రూ.17,000/- | తల్లికి వందనం - రూ.30,000/- |
| మహిళలకు | చేయూత - రూ.16,500 /- (45-60 ఏళ్ళ మధ్య) | మహాశక్తి - రూ.18,000/- (18-60 ఏళ్ళ మధ్య) |
| ఆర్టీసీ ప్రయాణం | లేవు | మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం |
| గ్యాస్ సిలిండర్లు | లేవు | దీపం - 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం |
| ఇళ్లు | ఒక్క ఇల్లు కట్టలేదు | 40 లక్షల ఇళ్ళ నిర్మాణం |
| పెళ్లి కానుకలు | రూ.50,000 /- | రూ. 1,00,000/- |
| వాలంటీర్ల జీతాలు | రూ.5,000 /- | రూ. 10,000/- |
| అన్న క్యాంటీన్లు | లేవు | రూ.15 కే మూడు పూటలా భోజనం |
| డీఎస్సీ | లేవు | మొదటి సంతకం డీఎస్సీ పైనే |



## జూన్ 14తో ముగుస్తున్న ఉచిత ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్

**న్యూఢిల్లీ, మహానాడు:**

ఉచిత ఆధార్ డాక్యుమెంట్ అప్డేట్ చేసుకోని వారు ఇప్పుడే దరఖాస్తు చేసుకోవాలి, ముందుగా చేసుకున్న వారు Accept / Rejected అయ్యిందా అని తెలుసుకోవటానికి మీ అప్లికేషన్ స్టేటస్ ను చూసుకోవాలి. ఆధార్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా డాక్యుమెంట్ అప్డేట్ చేసుకోవాలి. లేకపోతే ఆధార్ రద్దు అయ్యే అవకాశం ఉంది. డాక్యుమెంట్ అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్ రెండు వేరు. బయోమెట్రిక్ అప్డేట్ అయ్యాక కూడా డాక్యుమెంట్ అప్డేట్ తప్పనిసరి. జూన్ 14, 2024 లోపు ఉచితంగా మీ మొబైల్ లోనే లేదా దగ్గరలో ఉన్న ఆధార్ సేవా కేంద్రాల్లో (50/–) చేసుకోండి.



### భర్తను గొలుసులతో
## కట్టేసిన భార్య

**మేడ్చల్,మహానాడు:**

ఘట్కేసర్ మున్సిపాలిటీ లోని అంబేద్కర్ నగర్‌లో నివాసం ఉండే భార్యాభర్తలు పత్తి కృష్ణ (50), భారతి (45) మధ్య రెండు ఫ్లాట్ల విషయంలో గొడవ జరిగింది. భార్యతో పడలేని కృష్ణ సంవత్సరం క్రితం ఇల్లు వదిలి వెళ్లిపోగా, కృష్ణ ఆచూకీ తెలుసుకున్న భార్య మూడు రోజుల క్రితం పట్టుకొచ్చి గొలుసులతో కట్టి ఇంట్లో బంధించింది. విషయం తెలుసుకున్న పోలీసులు వెళ్లి కృష్ణను విముక్తి చేయగా, 3 రోజుల నుండి తనను కొడుతూ బాధలు పెట్టారని పోలీసుల ముందు ఏడ్చాడు

## బీఆర్ఎస్ అంటేనే బిల్లా రంగా సమితి

(మొదటిపేజీ తరువాయి..)

అరగుండు మేధావి. కరీంనగర్ జిల్లా కు బీఆర్ఎస్ పదేళ్ల ద్రోహం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం పునర్విభజన చట్టంలో బయ్యారం ఉక్కు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐటీఐఆర్ , గిరిజన యూనివర్సిటీ, ఐఐటీ, ఐఐఎం లాంటివి పెట్టింది. నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ హక్కులను పట్టించుకోలేదు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వలేదు.

అసెంబ్లీ ఎన్నికల్లో బిల్లా రంగాలను బండకేసి కొట్టారు. బీఆర్ఎస్ అంటేనే బిల్లా రంగా సమితి..

డిసెంబర్‌లో జరిగిన సెమీ ఫైనల్స్‌లో బిల్లా రంగా ను ఓడించాం...ఫైనల్స్ లో మోదీ, అమిత్ షాను ఓడించాలి. రాష్ట్రంలో బీఆర్ఎస్ ను బొంద పెట్టాం.. బీజేపీ ఢీ కొట్టాలి. తెలంగాణకు రావాల్సిన హక్కులు. నిధులు ఇవ్వకుండా ప్రధాని మోదీ అవమానించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను మోదీ అవమానించారు. తల్లిని చంపి బిడ్డను బతికించారంటు పార్లమెంట్ సాక్షిగా మోదీ మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను అవమానించిన మోదీ కి రాష్ట్రంలో ఓట్లు అడిగే హక్కు ఉందా?

కోనసీమ నుంచి చిత్రసీమ వరకు అన్నీ ట్విట్టర్లోనే ట్విట్టర్ టిల్లు మాట్లాడతడు. రిజర్వేషన్ల రద్దుకు మోదీ ప్రయత్నిస్తుంటే కేటీఆర్ ఎందుకు మాట్లాడటం లేదు..? 2022 ఫిబ్రవరిలో రాజ్యాంగాన్ని మార్చాలని కేసీఆర్ మాట్లాడారు. 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని,రిజర్వేషన్లు రద్దు చేస్తామని బీజేపీ అంటోంది.. రిజర్వేషన్లు రద్దు చేస్తాం టుంటే చూస్తు ఊర్కుకుందామా? బీజేపీ రిజర్వేషన్లు రద్దు చేస్తామంటే బీఆర్ఎస్ ఎందుకు మాట్లాడటం లేదు.

కారు కారానాకు పోయింది.జుమ్మేరాత్ బజార్ లో అమ్మాల్సిందే. కేసీఆర్ బస్సు యాత్ర చూస్తుంటే తిక్కలోడు తిరునాళ్ళకు పోయినట్లుంది. బీజేపీకి 400 సీట్లు వస్తాయని పరోక్షంగా కేసీఆర్ చెపుతున్నడు. బీఆర్ఎస్ ఇంటి మీద వాలిన కాకి కాంగ్రెస్ ఇంటి మీద వాలితే కాల్చిపారేస్తాం. కారు గుర్తు వాన్ని మా గల్లీలో కూడా అడుగుపెట్టనివ్వం. ఎన్నికల తర్వాత బీజేపీ తో కలిసి పోవాలని కేసీఆర్ ఆలోచిస్తున్నారు. ఒకటో రెండో గెలిస్తే మోదీకి అమ్మేయాలని కేసీఆర్ భావిస్తున్నారు.

రైతు నల్లచట్టాలతో పాటు బీజేపీ తీసుకువచ్చిన బిల్లులకు కేసీఆర్ మద్దతు ఇచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకొని ప్రచారం చేస్తున్నారు. కరీంనగర్ అభ్యర్థి వినోద్ రావు ప్రచారం చేయకుండా ఎందుకు ఇంట్లో పడుకున్నాడు. బిడ్డ బెయిల్ కోసం తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ సుల్తాన్ ల దగ్గర తాకట్టు పెడుతున్నాడు. తెలంగాణ నిధుల కోసం కేసీఆర్ ఢిల్లీలో ఎందుకు ధర్నా చేయలేదు.? పదేళ్లు అన్యాయం చేసిన మోదీకి వ్యతిరేకంగా ఎందుకు కార్యక్రమాలు తీసుకోవడం లేదు?

40 కోట్ల ఆడబిడ్డలు ఆర్టీసీ లో ఉచితంగా ప్రయాణం చేశారు. మోదీ, కేసీఆర్ సిలిండర్ ను 1200 రూపాయలు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 500 వందలు చేసింది నిజం కాదా? 60 లక్షల కుటుంబాలకు రెండు వందల యూనిట్ల కరెంటు ఉచితంగా ఇస్తున్నాం. 22వేల కోట్లతో నాలుగు లక్షల యాభై వేల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. మూడు నెలల్లో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగుల కళ్లలో ఆనందం చూడలేదా.?

మా ప్రభుత్వాన్ని దించాలని మోదీ, కేడీ కుట్రలు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రానికి పట్టిన పీడ ను వదిలించాం. వచ్చే ఎన్నికల్లో సిరిసిల్ల కు పట్టిన పీడ వదిలించాలి. సిరిసిల్ల చేనేత కార్మికులకు కేటీఆర్ 275 కోట్లు ఉద్దెర పెట్టి పోయాడు. నేతన్నలను ఆదుకోవడానికి తక్షణమే 50 కోట్లు విడుదల చేశాం.

పదేళ్లు అధికారంలో ఉండి మిడ్ మానేరు ముంపు బాధితులను కేసీఆర్ పట్టించుకోలేదు. గాలికి వచ్చి గాలికి పోతారని అనుకుంటున్నారేమో.. కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నో కష్టాలు పడి ప్రభుత్వాన్ని తెచ్చారు.. బిడ్డా.. దిగు అంటే తొక్కుతం. నల్లమల అడవుల నుంచి తొక్కుకుంటూ వచ్చిన. పేదలను ఆదుకునేంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు విద్యావంతుడు.. పార్లమెంట్‌లో ఉండాలి. తెలంగాణ కు అరగుండు, గుండు కలిసి గాడిద గుడ్డు తెచ్చారు. తెలంగాణ కు బీజేపీకి ఇచ్చింది గాడిద గుడ్డు.

# వైఎస్ 'వార్'సత్వం!

(మొదటిపేజీ తరువాయి..)

భార్య భారతీరెడ్డి, మేనత్త విమలారెడ్డి, మేనమామ రవీంద్రనాధ్‌రెడ్డి, ఎంపి అవినాష్‌రెడ్డి, ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి అంతా ఒకవైపున్నారు.

వైఎస్ కూతురు షర్మిలారెడ్డి, ఆమె భర్త అనిల్‌కుమార్, వివేకా భార్య సౌభాగ్యమ్మ, కూతురు డాక్టర్ సునీత ఒకవైపు నిలిచారు. ఇందులో తల్లి విజయమ్మ ఒకసారి కొడుకు జగన్‌వైపు.. ఇ,కోసారి కూతురు షర్మిల వైపు నిలుస్తుంటారు. ప్రస్తుతం ఆమెది అమెరికా నుంచి పులివెందుల యుద్ధాన్ని చూసే ప్రేక్షకపాత్ర. ఇదీ సింపుల్‌గా వైఎస్ కుటుంబంలో జరుగుతున్న రాజకీయ యుద్ధం.

బహుశా వైఎస్ కలలో కూడా ఊహించి ఉండరు. తన కుటుంబం రాజకీయంగా ఛిన్నాభిన్నం అవుతుందని.. తన వారసత్వం కోసం అన్నాచెల్లెళ్లు ఎదురు నిలబడి యుద్ధం చేసుకుంటారని! ఇప్పుడు లక్షలాదిమంది వైఎస్ అభిమానులను బాధించే అంశం కూడా ఇదే. తండ్రి రాజకీయ వారసత్వం కోసం, జగన్–షర్మిల ఆగర్భశత్రువుల్లా కొట్లాడుకోవడం వైఎస్ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. అయితే ఈ పులివెందుల పంచాయతీలో, అంతిమంగా ఆయన అభిమానులు.. వైఎస్ ఆశయ సాధనకు పనిచేస్తున్న కూతురు షర్మిలవైపే నిలవడం విశేషం.

వైఎస్ జీవించి ఉన్న సమయంలో ఆయన సంపాదించిన ఆస్తులను పంచలేదన్నది ఒక కథనం. కాదు ఇద్దరికీ సమానంగా పంచారన్నది మరో కథనం. దానిని జగన్ తన సోదరి షర్మిలకు ఇవ్వలేదని ఇంకో కథనం. ఇందులో నిజమెంతో, రాజన్న ఆత్మ అయిన కేవీపీకి తప్ప ఎవరికీ తెలియదు. కానీ జగన్ తన సోదరికి 86 కోట్లు అప్పుఇచ్చారని మాత్రం షర్మిల ఎన్నికల అఫిడవిట్ చెబుతోంది. అంటే చెల్లికి అన్న ఆస్తులు పంచలేదు కానీ అప్పులు మాత్రం ఇచ్చారని మహిళలకు సులభంగా అర్ధమయ్యే అంశం.

వైఎస్ హెలికాప్టర్ ఘటనలో మృతి చెందే ముందు వరకూ పచ్చి కాంగ్రెస్ వాది. బీజేపీ వ్యతిరేకి. ఇందిరమ్మ కుటుంబానికి వీరవిధేయుడు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాలన్నది వైఎస్ జీవితకాలపు కోరిక. వైఎస్ అప్పట్లో కాంగ్రెస్‌కు తరగని నిధిలా ఉండేవారు. దేశంలో ఏ ఎన్నికలు జరిగినా వైఎస్సే కాంగ్రెస్‌ను ఆర్ధికంగా ఆదుకునేవారు. ఆరకంగా కాంగ్రెస్‌కు పెద్దదిక్కయ్యారు. ఫలితంగా ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఆయన ప్రాంతీయ పార్టీగా మార్చేశారు.

కాంగ్రెస్‌ను ఆ స్థాయిలో శాసించిన వైఎస్ మృతితో, ఆయన కుటుంబం రెండు ముక్కలవడం అభిమానులను తీవ్రంగా బాధించింది. కాంగ్రెస్ ఎంపీగా ఉన్న జగన్ ఆ పార్టీకి రాజీనామా చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారు. ఐదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చారు. ఈ తొమ్మిదేళ్లలో జగన్–షర్మిల కలిసే ఉన్నారు. కానీ షర్మిల పీసీసీ చీఫ్ అయిన తర్వాత పులివెందుల కథ మారింది.

వైఎస్ చివరివరకూ ఉన్న కాంగ్రెస్‌కు అధ్యక్షురాలయిన బిడ్డ షర్మిలను, వైఎస్ అభిమానులు మెచ్చుకున్నారు. తండ్రి ఆశయాలను కొనసాగించడమే దానికి కారణం. కానీ వైఎస్ వ్యతిరేకించిన బీజేపీతో సంబంధాలు పెట్టుకున్న జగన్‌ను, వైఎస్ అభిమానులు వ్యతిరేకించారు. తొలుత వైఎస్ ఫొటోతో తన రాజకీయ ఉనికి నిలబెట్టుకున్న జగన్.. సీఎం అయిన తర్వాత క్రమంగా, ఆయన ఫొటోను పక్కనబెట్టడాన్ని వైఎస్ అభిమానులు జీర్ణించుకోలేకపోయారు. చివరకు చెల్లి షర్మిల కూడా అదే విమర్శించారు.

ఈ ఎన్నికల్లో షర్మిల కడప కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేస్తుండగా, జగన్ సోదరుడు అవినాష్‌రెడ్డి వైసీపీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఎన్నికల ప్రచారంలో షర్మిల లేవనెత్తిన వైఎస్ వారసత్వ అంశం వైఎస్ కుటుంబంలో అగ్గిరాజేసింది. అంతకుముందు.. వైసీపీ సోషల్‌మీడియా సైన్యం.. 'షర్మిల అసలు వైఎస్‌కు పుట్టలేద'ంటూ చేసిన వ్యక్తిత్వ హననానికి ఆమె మనసు గాయపడింది. దానితో అసలు జగనన్న, తన తండ్రి వైఎస్ వారసుడు కాదని ధ్వజమెత్తారు.

"రాహుల్‌ను ప్రధానిగా చూడాలన్న తండ్రి కోరిన పార్టీలో నేనుంటే, రాహుల్‌ను వ్యతిరేకిస్తున్న బీజేపీతో జగనన్న అంటకాగుతున్నారు. మరి వైఎస్ వారసులు ఎవరు" అంటూ సెంటిమెంట్‌ను పండిస్తున్నారు. ఇది సహజంగానే వైఎస్‌ను అభిమానించే వారి హృదయాలను తాకింది.

దానికి తగినట్లే.. వైఎస్‌తో చివరివరకూ ఉన్న వారిలో, 98 శాతం నాయకులు జగన్ వెంట లేకపోవడం కూడా చర్చనీయాంశమయింది. పైగా సభలో విజయమ్మ, వైఎస్‌ను తిట్టిన బొత్స, కన్నబాబు లాంటివారికి మంత్రి పదవి ఇవ్వడం వైఎస్ అభిమానులకు ఆగ్రహం కలిగించింది. 'తండ్రిని తిట్టిన వారికి, తండ్రి పేరు చార్జిషీట్‌లో పెట్టించిన వారికి పదవులిచ్చిన నువ్వు, వైఎస్ వారసుడివి ఎలా అవుతావ'న్న షర్మిల ప్రశ్నకు, ఇప్పటిదాకా జగన్ నుంచి జవాబు లేదు.

తండ్రి మృతికి రియలన్స్ అంబానీ కారకుడని ఆరోపించిన నువ్వు, అదే అంబానీ కంపెనీకి చెందిన పరిమళ నత్వానీకి రాజ్యసభ సీటు ఎలా ఇచ్చావ'న్న ప్రశ్నకు, జగనన్న నుంచి మౌనమే సమాధానం. వైఎస్ అభిమానులు, షర్మిల వైపు ఉండటానికి ఇలాంటి అంశాలే కారణంగా కనిపిస్తోంది.

వివేకా హత్యను ముందు గుండెపోటు అని.. తర్వాత గొడ్డలి పోటని.. అది చంద్రబాబు చేయించిన 'నారాసుర రక్తచరిత్ర' అన్న దుష్ప్రచారం.. వివేకా హత్యపై కోర్టులో కేసువేసిన జగన్, దానిని ఉపసంహరించుకోవడం.. ఆ తర్వాత జగన్ తీసుకున్న నిర్ణయాలు, ఆయన సొంత మీడియాలో వివేకా కుటుంబంపై రాసిన వ్యతిరేక కథనాలు.. చిన్నాన్నను చంపిన అవినాష్‌రెడ్డికి, జగనన్న దన్నుగా ఉన్నారంటూ షర్మిల–డాక్టర్ సునీత ప్రారంభించిన న్యాయ పోరాట ఘట్టాలు కూడా.. వైఎస్ అభిమానులు, జగన్‌కు దూరమయ్యేందుకు కారణమన్నది రాజకీయ పరిశీలకుల విశ్లేషణ.

దానితో ఇప్పుడు వైఎస్ అభిమానులు, ఆయనను పార్టీలకు అతీతంగా ప్రేమించే వారంతా.. షర్మిల ఉన్న కాంగ్రెస్‌ను ప్రేమిస్తున్న స్థితి. షర్మిల మాత్రమే వైఎస్ వారసురాలని భావిస్తున్న వాస్తవ పరిస్థితి. ఏతావాతా వైఎస్ అసలు వారసురాలు జగన్ కాదు. షర్మిల మాత్రమేనన్నది వైఎస్ అభిమానుల నిశ్చితాభిప్రాయం. ఇదే నిజమైతే ఈ ఎన్నికల్లో షర్మిల కడప ఎంపీగా గెలవడంతోపాటు, కాంగ్రెస్‌కు కనీసం 5 నుంచి 7 శాతం ఓట్లు వస్తాయని, అవి వైసీపీ ఓటు బ్యాంకు దెబ్బతీసేవేనన్నది విశ్లేషకుల అంచనా.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 04, మే 2024

# పెన్షనర్లను చంపేస్తారా?

- పెన్షనర్ల మరణానికి జగన్, మీరే కారకులు
- జగన్ ఏ-1 అయితే మీరు ఏ-2
- వైసీపీ గెలుపు కోసమే పనిచేస్తున్నారా?
- పేదల ప్రాణాలతో రాజకీయాలేమిటి?
- నగదు నిల్వ, పెన్షనర్ల సంఖ్యపై మీకు స్పృహలేదా?
- సీఎస్ జవహర్‌రెడ్డికి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఘాటు లేఖ

**అమరావతి:**

పెన్షనర్లను ఎండల్లో తిప్పి వారి మరణానికి కారణమవుతున్నారంటూ సీఎస్ జవహర్‌రెడ్డిపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు విరుచుకుపడ్డారు. "గత నెలలో 33 మంది, తాజాగా ఆరుగురు పెన్షన్ల మృతికి మీదే బాధ్యత. అందులో ఏ-1 జగన్ అయితే, ఆయనకు సహకరించిన మీరు ఏ-2గా బాధ్యత వహించాలి. అయినా బ్యాంకులలో నగదు నిల్వ, పెన్షనర్ల సంఖ్య, వారి వివరాలపై మీకు కనీస స్పృహ లేదా" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ మేరకు ఆయన సీఎస్ జవహర్‌రెడ్డికి ఘాటు లేఖ రాశారు. చంద్రబాబు లేఖ పూర్తి పాఠమిదీ..

తేది : 03.05.2024
కె.ఎస్.జవహర్ రెడ్డి
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి
ఆంధ్రప్రదేశ్.

**విషయం : సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ - ఏప్రిల్, మే మరియు జూన్ నెలల గురించి - వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, అనారోగ్యంతో మంచాన ఉన్నవారు పడుతున్న ఇబ్బందుల గురించి.**

***

నమస్కారం,

సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు ముందు సామాజిక పెన్షన్ల లబ్దిదారుల్ని వేధించి అధికార పార్టీకి లబ్ది చేకూర్చేలా



వ్యవహరించడం బాధాకరం. ప్రజల కోసం పని చేయాల్సిన బాధ్యత కలిగిన ప్రభుత్వ అధికారి ప్రజలకు మేలు చేసే అవకాశాలను కనీసం కూడా ఆలోచించకుండా, ఒక రాజకీయ పార్టీకి కొమ్ము కాసేలా, ప్రజల్ని ఇబ్బందులకు గురి చేసేలా నిర్ణయాలు తీసుకోవడం అభ్యంతరకరం, అత్యంత దుర్మార్గం.

వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఇతర పెన్షన్ దారులు ఇబ్బందులు పడకుండా పెన్షన్ పంపిణీ సకాలంలో జరగాలని ఎన్నికల కమిషన్ 02.04.2024న ఇచ్చిన మెమోలో పేర్కొన్నది. అయినా ఆ ఉత్తర్వుల్ని తుంగలో తొక్కుతూ, గత నెలలో సచివాలయాల వద్ద బారులు తీరేలా చేసి 33 మంది ప్రాణాలు కోల్పోవడానికి కారణమయ్యారు. లక్షలాది మందిని వేధించారు. ఈ నెల కూడా అదే విధంగా పెన్షన్ దారులను రోడ్లపై మండుటెండల్లో బ్యాంకుల చుట్టూ తిరిగేలా చేసి, నరకయాతనకు గురి చేస్తున్నారు.

ఒక్క రోజులో పెన్షన్ల పంపిణీ పూర్తి చేసేంత వ్యవస్థ గ్రామస్థాయిలో ఉన్నప్పటికీ, ఇళ్ల వద్ద ఇవ్వకుండా బ్యాంకు



ఖాతాల్లో జమ చేశారు. పైగా, బ్యాంకు ఖాతాల్లో జమ చేశాం. వెళ్లి తీసుకోండి అంటూ సచివాలయ ఉద్యోగులను ఇళ్లకు పంపించి చెప్పిస్తున్నారు. అలా చెప్పే సమయంలో పెన్షన్ పంపిణీ పూర్తి చేసే అవకాశం ఉన్నా అలా చేయకుండా రాజకీయ కుట్రలకు ప్రాధాన్యమివ్వడం దుర్మార్గం.

రాజకీయంగా అధికార పార్టీ నాయకులు చేస్తున్న కుట్రలో భాగమై.. పెన్షన్ నగదును బ్యాంకుల్లో జమ చేయడం వలన పెన్షన్ సొమ్ము తీసుకోవడానికి వృద్ధులు ముప్పతిప్పలు పడుతున్నారు. చాలా కాలంగా బ్యాంకు ఖాతాల నిర్వహణ లేకపోవడంతో లక్షలాది ఖాతాలు ఫ్రీజ్ అయ్యాయి. మరోవైపు బ్యాంకులకు వెళ్లిన వారికి కేవైసీ పేరుతో బ్యాంకు సిబ్బంది ఆధార్ కార్డు, పాన్ కార్డు తీసుకురమ్మని చెబుతున్నారు. వాటి కోసం మండుటెండలో లబ్దిదారులు రోడ్లపై తిరగాల్సి వస్తోంది.

మరోవైపు జాయింట్ ఖాతాలు, వ్యక్తిగత ఖాతాలు రెండూ ఉన్నవారికి ఏ ఖాతాలో నగదు జమయ్యిందో తెలియక బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. గత నెల మండుటెండలో సచివాలయాల చుట్టూ తిప్పారు. ఇప్పుడు భారీగా మండిపోతున్న ఎండల్లో బ్యాంకుల చుట్టూ తిప్పుతూ వేధిస్తున్నారు. లబ్దిదారులు బ్యాంకులకు ఎలా చేరుకుంటారు?

బ్యాంకుల వద్ద ఉన్న నగదు నిల్వలు ఏంటి? ఎంత మందికి పెన్షన్ సొమ్ము అందించాలి, వచ్చే వారికి కల్పించిన సదుపాయాలేంటి అనే అంశాలపై కనీస స్పృహ కూడా లేకుండా వ్యవహరించారు. సంక్షేమ పథకాలను ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు అందించాల్సింది పోయి.. బాధ్యతాయుత స్థానంలో ఉన్న మీరే ప్రజల్ని ఇబ్బందులకు గురి చేయడం అధికార పార్టీకి లాభం చేకూర్చాలనే అజెండాలో భాగమే.

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఆడుతున్న రాజకీయ పైశాచిక క్రీడలో ప్రభుత్వ అధికారిగా ఉన్న మీరు భాగస్వామిగా మారడం మీ పక్షపాత వైఖరికి నిదర్శనం. ఎక్కడో మండల కేంద్రాల్లో ఉన్న బ్యాంకుల చుట్టూ తిప్పుతూ దాదాపు 65 లక్షల మందిని అవస్థలకు గురి చేస్తున్నారు. పెన్షన్ లబ్దిదారులు పడుతున్న బాధలు హృదయ విదారకంగా ఉన్నా.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న మీకు కనిపించకపోవడం వెనుక ఆంతర్యమేంటి?

గత నెలలో 33 మంది చనిపోతే, ఇప్పుడు ఒక్క రోజే దాదాపు 6గురు ప్రాణాలు కోల్పోయారు. ఈ మారణ హోమానికి ఎ1 జగన్ రెడ్డి, ఎ2 మీరే. ప్రస్తుతం రాష్ట్రంలో 43 నుండి 48 డిగ్రీల మధ్య ఉష్ణోగతలు నమోదవుతున్నాయి. ఇలాంటి సమయంలో 60 ఏళ్లు పైబడిన వృద్ధుల్ని, దివ్యాంగుల్ని ఇతర పెన్షన్ దారుల్ని బ్యాంకుల చుట్టూ తిప్పడం ఎంత మాత్రమూ సబబు కాదు. పేదల ప్రాణాలతో రాజకీయం చేయాలనుకోవడం ఇకనైనా మానుకోవాలి. తక్షణమే ప్రతి లబ్దిదారుడికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటింటికీ పెన్షన్లు అందించాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తోంది.

**(నారా చంద్రబాబునాయుడు)**
**జాతీయ అధ్యక్షులు**
**తెలుగుదేశం పార్టీ**

# భయపెట్టి ఓట్లు అడుగుతున్న జగన్

- టీడీపీ నిర్మాణం... బీజేపీ శక్తి... జనసేన పోరాటం... రాష్ట్ర ప్రగతికి చోదకాలు
- జగన్‌కు ఎన్నికల ఆరాటం తప్ప.. రాష్ట్ర భవిష్యత్తు పట్టదు
- విజన్ 2047లో రాష్ట్ర యువత నుంచే అధిక భాగస్వామ్యం ఉండాలి
- నెల్లూరు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- నెల్లూరు ప్రజాగళం సభలో ప్రసంగించిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్

**నెల్లూరు,**

2019 ఎన్నికల్లో దణ్ణం పెట్టి ఓట్లు అడిగిన జగన్– ఇప్పుడు వేలు చూపించి ప్రజలను భయపెట్టి ఓట్లు వేయమని అడిగే స్థాయికి వచ్చాడు. ప్రజలను హెచ్చరించేలా అతడి మనస్తత్వం మారిపోయింది. ఇదీ జగన్ అసలు నైజం అని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. జగన్ లాంటి వ్యక్తిని ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకుంటే అతడిలాగే తయారవుతాం. యద్భావం తద్భవతి అన్నట్లు... మన మతి ఎంతో గతి అంతే అవుతుంది. అతడిని స్ఫూర్తిగా తీసుకుంటే అలాగే యువత తయారవుతుంది అన్నారు.



శుక్రవారం నెల్లూరు నగరంలో జరిగిన ప్రజాగళం ఎన్నికల సభలో ఆయన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "నాకు విలువైన జ్ఞానం అందించిన నేల నెల్లూరు. ఇంతటి పోరాటానికి, జగన్ వంటి దుర్మార్గమైన వ్యక్తితో తలపడటానికి నెల్లూరు నాకు బీజం వేసింది. అలాంటి నేలలో మరోసారి ఇంతటి ప్రజాభిమానం మధ్య ముందుకు రావడం ఆనందాన్ని నింపింది. జగన్ లాంటి వ్యక్తికి కేవలం ఎన్నికలే అజెండా. ప్రజల సమస్యలు అతడికి పట్టవు. కేవలం ఎన్నికల వేళ మాత్రమే బయటకు వస్తాడు. భావితరాల కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆలోచించే మనస్తత్వం అతడికి లేదు.

### యువశక్తితో 2047కు సూపర్ పవర్‌గా భారతదేశం

90వ దశకాల్లో చంద్రబాబు గారు విజన్ 2020 అంటే ఏం జరుగుతుంది అనే ఆసక్తి ఉండేది. అయితే ఈ రోజు హైదరాబాద్ ను చూస్తే, అక్కడున్న అభివృద్ధిని పరిశీలిస్తే భవిష్యత్తు కోసం అప్పట్లోనే చంద్రబాబు ఆలోచించిన తీరు గొప్పగా అనిపిస్తుంది. ఇప్పుడు మరోసారి విజన్ 2047 తో ప్రధాని నరేంద్ర మోదీ భారతదేశాన్ని ప్రపంచంలోనే సూపర్ పవర్ చేసేందుకు ముందుకు వస్తున్నారు. దీనిలో యువత భాగస్వామ్యమే ప్రధానం. యువతలోని శక్తికి పదునుపెడితే అది దేశ అభివృద్ధికి ఇంధనంగా మారుతుంది.

అలాంటి యువతరాన్ని ఆంధ్రప్రదేశ్ నుంచి అధికంగా దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం అనేది మా లక్ష్యం. దీనికి యువతను అన్ని రంగాల్లో సంసిద్ధం చేస్తాం. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం రాగానే యువత నైపుణ్య గణన చేపడతాం. వారిలోని ప్రతిభ, ఆసక్తిని తగిన విధంగా మదించి, దానికి అనుగుణంగా శిక్షణ ఇచ్చే బాధ్యతను తీసుకుంటాం. ఇది యువత భవిష్యత్తుకు, అలాగే దేశ భవిష్యత్తుకు ప్రయోజనంగా మారుతుంది. వారి నైపుణ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించే ప్రక్రియను చేపడతాం.

### రాష్ట్ర అభివృద్ధికి అందరి సహకారం అవసరం

ఒక దేహానికి ఒక రక్తనాళం ఎలా అయితే సరిపోదో ఒక రాష్ట్రానికి ఒక నాయకత్వం కూడా సరిపోదు. అందరి ఆలోచనలు, విజన్, ప్రణాళిక, ఆచరణ ఉంటే తప్ప ఆంధ్రప్రదేశ్ మళ్లీ అభివృద్ధిలో పురోగమించదు. దీనికి ప్రతి ఒక్కరి సహకారం అవసరం అనే కోణంలోనే తెలుగుదేశం పార్టీ నిర్మాణం, బీజేపీ శక్తి, జనసేన పోరాట బలం కలగలిపిన నాయకుల సమూహంతోనే ముందుకు వెళ్లాలని నిర్ణయించాం. ఇది ఆంధ్రప్రదేశ్ కు కొత్త దశ, దిశా చూపుతుంది.

మళ్లీ రాష్ట్రం వెలుగులు చిందించేలా ప్రయాణం మొదలు పెడుతుంది. జగన్ మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్రం విడిచి పారిపోతాం.. అని చాలామంది చెబుతున్నారు. ఎక్కడికి పారిపోతాం.. ఎక్కడికి వలస వెళ్తాం. ఇది మన నేల, ఇది మన రాష్ట్రం. జగన్ లాంటి దాష్టికులతో పోరాడాలి తప్ప పారి పోవడం సరికాదు. ఓ చెట్టు మీద పక్షి అయితే వలస వెళ్లిపోతుంది. మనం ఈ నేలలోనే వేళ్లూనుకున్న చెట్టులాంటి వాళ్లం. ఎక్కడికి వెళ్తాం..? అంతా సమష్టిగా జగన్ లాంటి వారితో పోరాడాలి. మన నేలలో మనమే ఉంటాం అని చాటి చెప్పాలి. మన హక్కుల్ని మనం కాపాడుకోవాలి.

కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు అండగా ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా పాలన సాగిస్తాం. నెల్లూరు కూటమి ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి కి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పొంగూరు నారాయణ గారికి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికు సైకిల్ గుర్తుపై ఓటు వేసి, దీవించండి" అని కోరారు.

# రిజర్వేషన్లు రద్దు చేస్తామంటే చెప్పుతో ఉరికించి కొట్టండి

- ఫోన్ ట్యాపింగ్ పైసలతో మీ ఓట్లను కొనాలనుకుంటున్నరు
- 300 సీట్లకు మించి పోటీ చేయని కాంగ్రెస్ కు అధికారం ఎట్లా సాధ్యం?
- హుజూరాబాద్ స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై నిప్పులు చెరిగిన
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

**కరీంనగర్,మహానాడు**

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పే వాళ్లను చెప్పు, చీపుర్లతో తరిమి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఫోన్ ట్యాపింగ్ పైసలతో కరీంనగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి ఓట్లను కొనాలనుకుంటున్నారని చెప్పారు. పొరపాటున ఆ పైసలు తీసుకుంటే... మీకు నోటీసులు వచ్చే ప్రమాదముందని ప్రజలను హెచ్చరించారు. 300 సీట్లకు మించి పోటీ చేయని కాంగ్రెస్ పార్టీకి కేంద్రంలో అధికారంలో ఎట్లా సాధ్యమని ప్రశ్నించిన బండి సంజయ్ ఆ పార్టీకి ఓటేస్తే మూసీలో వేసినట్లేనని చెప్పారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజూరాబాద్ లో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ కు వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు క్రిష్ణారెడ్డి తదితరులు హాజరైన ఈ సభలో బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు..

మే 13న పువ్వు గుర్తుపై ఓటేస్తే... కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల బాక్సులు బద్దలు కావాలే... కాంగ్రెస్ నన్ను ఓడగొట్టడానికి బి.సంజయ్ అనే వ్యక్తిని బరిలో దింపి కాలీ ఫ్లవర్ గుర్తు ఇప్పిస్తామని మాయ మాటలతో మభ్యపెట్టింది... కాంగ్రెస్ నేతలకు బుద్ది లేదు... నేరుగా ఎదుర్కొనే దమ్ములేక ఇట్లాంటి లుచ్చా పనులు చేస్తున్నారు. అందుకే వాళ్లను కాంగ్రెసోళ్లు అంటున్నం.

బీఆర్ఎస్ అభ్యర్థి నాన్ లోకల్. ఎన్నడైనా మీ వద్దకొచ్చారా? ఆయన ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్ నుండి వరంగల్ రోడ్డును ఎందుకు విస్తరించలే? నేనే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వద్దకు పోయి రోడ్డు మరమ్మతుల కోసం నిధులు తేవడమే కాకుండా రోడ్డు విస్తరణ పనుల కోసం రూ.2 వేల కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చి ప్రధానితో పనులు ప్రారంభింపజేసిన. ఎల్కతుర్తి నుండి సిద్దిపేట రోడ్డు విస్తరణ



పనులకు నేనే నిధులు తెచ్చిన.

కాంగ్రెస్ అభ్యర్థిని ఆ పార్టీ కార్యకర్తలే ఎవరైనా గుర్తు పడతారా? అసలు ఆయన లోకలా? నాన్ లోకలా? కూడా ఎవరికీ తెల్వదు. ఫోన్ ట్యాపింగ్ డబ్బులతో టిక్కెట్ తెచ్చుకుని ఆ పైసలతోనే పంచి గెలవాలని చూస్తున్నరు. పొరపాటున ఆ పైసలు తీసుకుంటే మీరు ఇబ్బందుల్లో పడతారు. ఎందుకంటే ఆ ఫోన్ ట్యాపింగ్ చేసినోడు అమెరికాకు పారిపోయిండు. రేపు విచారణ జరిపితే... మీకు కూడా నోటీసులు వస్తాయి... మీరు కూడా జైలుకు పోక తప్పదు.. జాగ్రత్త.

బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నేను రూ.12 వేల కోట్లకు పైగా నిధులు తీసుకొచ్చిన. రాష్ట్ర అధ్యక్షుడిగా ఏ విధంగా పోరాడనో మీకు తెలుసు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగ, ఉపాధ్యాయ,కార్మికుల పక్షాన ఎట్లా కొట్లాడానో మీకు తెలుసు. 150 రోజులు పాదయాత్ర చేసిన. బండి సంజయ్ కు ఓటేస్తే మీ ఓటుకు విలువ తెచ్చిన. బయటవాళ్లంతా కరీంనగర్ ప్రజలు కన్పిస్తే శభాష్ అనేలా పోరాటాలు చేసిన.

రేవంత్ రెడ్డి మాట్లాడితే బీజేపీ తెలంగాణకు ఏమిచ్చిందని అడుగుతున్నడు. బండి సంజయ్ ఏం చేసిండని అంటున్నడు.. ఆయనకు తెల్వదేమో. రాష్ట్రానికి కేంద్రం 10 లక్షల కోట్లకు పైగా నిధులు ఇచ్చింది. నేనడుగుతున్నా... జమ్మికుంటకు వచ్చి ప్రధానిని తిట్టినవ్. నన్ను కూడా గుండు అని తిట్టినవ్. గాడిద గుడ్డు అన్నవ్. నామీద, గాడిద గుడ్డు మీద ఉన్న శ్రద్ద 6 గ్యారంటీల అమలుపై ఎందుకు మాట్లాడలేదు? వాటిని ఎందుకు అమలు చేయలేదు? ఇవి మాట్లాడకుండా తిట్టడమే పనిగా పెట్టుకుంటే జనం నమ్ముతారా?

రేవంత్ రెడ్డి... గత ఐదేళ్లలో మీ కాంగ్రెస్ నేతలు చేసిన పోరాటాలేమైనా ఉన్నాయా? నేను అన్ని వర్గాల పక్షాన కొట్లాడిన. వందల కేసులు పెట్టినా భయపడలే. జైలుకు పంపినా బెదరలే. మీ కోసం కొట్లాడితే కాంగ్రెస్ కు ఎందుకు ఓటేశారు? వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తానని మోసం చేసిన కాంగ్రెస్ ను ఏం చేస్తారు? మహిళలకు నెలనెలా రూ.2500లు, తులం బంగారం, స్కూటీ ఇస్తానన్నడు. రైతులకు రూ.15 వేలు భరోసా, రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తానన్నడు.

వడ్లకు రూ.500 బోనస్ ఇస్తానన్నడు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లను కనీస ధరకు కొంటానన్నడు... మరి ఎందుకు వీటిలో ఒక్కటంటే ఒక్కటి కూడా అమలు చేయలేదు. బోనస్ పేరుతో ఎకరాకు రూ.14 వేలు ఇస్తానని మోసం చేసిండు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని దేవుడి మీద ఒట్టేసి మాయ మాటలు చెబుతున్నడు.. నేను మాట్లాడితే దేవుడితో రాజకీయమంటారు? మరి రేవంత్ చేస్తుందేమిటి?

మేనిఫెస్టో భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని ఓట్లేయించుకుని మోసం చేసిన రేవంత్ రెడ్డి ఒక్క హామీ అమలు చేయకుండా జనాన్ని మోసం చేసిండు.. ఇప్పుడు మళ్లీ రుణమాఫీ పేరుతో ప్రజలను మోసం చేయబోతున్నడు.. కాంగ్రెస్ చేస్తున్న మోసాలకు బుద్ది చెప్పండి. రైతులకు ఎరువుల పేరుతో ఎకరాకు రూ.20 వేల చొప్పున సబ్సిడీ ఇస్తుందెవరు? మళ్లీ మోదీ ప్రధాని కాకపోతే రైతులపై పెద్ద ఎత్తున భారం పడుతుంది. సబ్సిడీలన్నీ ఎత్తివేస్తారు. మోదీతో దేశ రక్షణ. ఆపదలో ఆదుకునే వ్యక్తి మోదీ. పేదలను ఆదుకోవాలంటే మళ్లీ ప్రధాని కావాల్సిన అవసరం ఉంది.

రేవంత్ రెడ్డికి సీఎం సీటు పోతుందని భయం పట్టుకుంది. ఎంపీ సీట్లు రాకపోతే ఎట్లా అని ఆలోచిస్తున్నడు... ఆ బాధతోనే మోదీని తిడుతున్నడు. మోదీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని అబద్దాలు చెబుతున్నడు... ఎవడైనా రిజర్వేషన్లు రద్దు చేస్తామంటే... చెప్పు, చీపుర్లతో తరిమితరిమి కొట్టండి.....

సిగ్గుండాలే... ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. సిగ్గు లేకుండా మేం మత రిజర్వేషన్లు ఇవ్వలేదని, కుల రిజర్వేషన్లు మాత్రమే ఇచ్చారని బొంకుతోంది. మేం మళ్లా చెబుతున్నం... రిజర్వేషన్లను కొనసాగించి తీరుతాం... మోదీగారు బతికున్నంత వరకు రిజర్వేషన్లను కొనసాగిస్తామని ప్రకటించారు. మళ్లీ ఎవడైనా రిజర్వేషన్లు రద్దు చేస్తామని అంటే చెప్పు, చీపుర్లతో ఉరికించి ఉరికించి కొడతాం...

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఎట్లా వస్తది? ఆ పార్టీ పోటీ చేసేదే 300 సీట్లు దాటడం లేదు? అధికారం కావాలంటే 275 సీట్లు కావాలే... మరి అధికారం ఎట్లా సాధ్యం? అసలు కాంగ్రెస్ కు ఎవరిని చూసి ఓటేయాలి? ఆ పార్టీ ప్రధాని అభ్యర్థి ఎవరు? ప్రజల గురించి ఆలోచించే నాయకుడెవరు? అసలు మీకు అభ్యర్థులే కరువైనరు. ప్రధాని అభ్యర్థే లేరు. మరి ఆ పార్టీకి ఓటేస్తే మూసీలో వేసినట్లే...

కేసీఆర్ పార్టీకి ఏం చూసి ఓటేయాలి? రెండు పార్టీలు కలిసి దేవుడి ని హేళన చేస్తూ లబ్ది పొందాలనుకుంటున్నాయి. నేను బరాబర్ చెబుతున్నా.. రామ మందిరం అయోధ్యలోనే ఉండాలని మేం చెబుతున్నం... మీరు ఆ మాట చెప్పగలరా? ప్రాణ ప్రతిష్టకు పిలిస్తేనే వెళ్లని మీరు రామ భక్తులు ఎట్లా అవుతారు? మేం బరాబర్ హిందూ ధర్మం గురించి మాట్లాడతాం. రాముడి గురించి మాట్లాడతాం.

ఎందుకంటే అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం కరసేవ చేసి బలిదానం చేసిన చరిత్ర బీజేపీది. మరి ఆ రెండు పార్టీల్లో ఎవరైనా బలిదానం చేశారా? ఈ దేశాన్ని కాపాడటానికి మేమే బలిదానం కావాలి? 370 ఆర్టికల్ రద్దు కోసం మేమే త్యాగం చేయాలి? పేదల పక్షాన మేమే పోరాటం చేయాలే... మరి మీకెందుకు ఓటేయాలి?

కేసీఆర్ మొన్న ఏం మాట్లాడిండు.. బియ్యంలో పసుపు పోస్తే అక్షింతలైతయా? పులిహోర ప్రసాదం తింటే కడుపు నిండుతదా? అంటున్నడు... కేసీఆర్ కు ఫుల్ బాటిల్ మందు కొడితే తప్ప కడుపు నిండదు.. అందుకే దేవుడి తీర్థ ప్రసాదాలను హేళన చేస్తున్నడు... ఈ రెండు పార్టీలకు బుద్ది చెప్పాలని కోరుతున్నా..

మీకోసం కొట్లాడుతున్నం మేం. నాపై 109 కేసులున్నయ్. ఇప్పటి వరకు 12 సార్లు జైలుకు పోయిన. ఇవన్నీ నా కోసం, కుటుంబం కోసం కాదు.. మీ కోసం కొట్లాడి జైలుకు పోయిన. మా కార్యకర్తలు జీవితాలు త్యాగం చేశారు. కుటుంబాలకు దూరమై మీ కష్టాల్లో పాలు పంచుకున్నరు.


జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 04, మే 2024

# రివర్స్ టెండరింగ్‌తో జలయజ్ఞం...ధనయజ్ఞం

- సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిన జగన్‌రెడ్డి
- సైకో పాలనలో ఎడారిగా మారిన రాష్ట్రం
- ఎన్నికల జిమ్మిక్కుల కోసం ఉత్తుత్తి ప్రారంభాలు
- ఉద్దేశపూర్వకంగా పోలవరాన్ని గోదాట్లో ముంచాడు
- సాగునీటి ప్రాజెక్టులను ఎండగట్టాడు
- చంద్రబాబు ఐదేళ్లలో రూ.68,293 కోట్లు ఖర్చు
- జగన్ ఐదేళ్లలో రూ.39,052 కోట్లు మాత్రమే..
- దేనికి ఖర్చు పెట్టారో లెక్కలు కూడా తెలియని వైనం
- జలయజ్ఞం పేరుతో రూ.20 వేల కోట్లను కొల్లగొట్టారు
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

మంగళగిరి, మహానాడు:

మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకుడు దేవినేని ఉమామహే శ్వరరావు, బీజేపీ నాయకుడు పాకా సత్యనారాయణ, జనసేన నాయకుడు గౌతమ్ విలేఖరుల సమవేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా సాగునీటి ప్రాజెక్టులను ఎండగట్టి పోలవరాన్ని నట్టేట ముంచి రాష్ట్రాన్ని జగన్ రెడ్డి ఎడారిగా మార్చారని మండిపడ్డారు. రివర్స్ టెండరింగ్ పేరుతో జలయజ్ఞాన్ని జగన్ ధనార్జనగా మార్చుకుని వేల కోట్లు కొల్లగొట్టారని విమర్శించారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడు తూ రివర్స్ టెండర్ డ్రామాలతో ప్రాజెక్టులను నిర్వీర్యం చేశాడు. ఐదేళ్లలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేదు. నీరు ప్రగతిని, నీరు చెట్టు ప్రాజెక్టులు, చెరువులు, నదుల అనుసంధానంపై ఏ రోజు మాట్లడలేదు. నెల్లూరు సంగం బ్యారెజ్ 90 శాతం పనులు టీడీపీ పాలనలో పూర్తి అయితే 10 శాతం పనులు పూర్తి చేయడానికి ఐదేళ్లు పట్టింది. వంశధార నాగావళి అనుసంధానం చెస్తానని కబుర్లు చెప్పి దాన్ని గాలికి వదిలేశాడు. అవుకు టన్నెల్ పూర్తి చేసి నిర్వాసితులను ఆదుకుంటానని మోసం చేశాడు. నాలుగేళ్లు పనులు చేయకుండా కుప్పంలో ఉత్తుత్తి గేట్లు పెట్టి నీళ్లు వదిలి 24 గంటలు కాకుండానే బ్రాంచ్ కెనాల్‌పై పెట్టిన గేట్లు తీసుకుపోయాడు. నదుల అనుసంధానంతో హంద్రీనీవా, గాలేరునగరి, మచ్చుమర్రి, తెలుగుగంగ ప్రాజెక్టులను పూర్తి చేసి టీడీపీ హయంలో నీరు అందించాం. జగన్ రెడ్డి పక్క రాష్ట్రంతో కుమ్మక్కై రాయలసీమకు అందాల్సిన నీరు రాకుండా చేశాడు. ఐదేళ్లలో చంద్రబాబు ప్రభుత్వం రూ.68,293 కోట్లు ఖర్చు పెట్టింది. జగన్‌రెడ్డి 39,052 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టాడు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులు గాలికొదిలేశారు. పోలవరం ఎడమ కాలువలో ఒక్క తట్ట మట్టి తీయలేదు. పురుషోత్తపట్నం డెల్టా రైతులను నట్టేట ముంచాడు. మహేంద్ర తనయను పట్టించుకోలేదు. వంశధారను నాశనం చేశాడని ధ్వజమెత్తారు. టీడీపీ పాలనలో 23 ప్రాజెక్టులను పూర్తి చేసి 32 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించి 7 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరు ఇచ్చాం. జగన్ రెడ్డి ఇరిగేషన్‌కు కేటాయించిన 32 వేల కోట్లు దేనికి ఖర్చు పెట్టాడో తెలియదు. టీడీపీ పాలనలో 4,735



చెరువులను అనుసంధానం చేశాం. 93,300 చెక్‌డ్యామ్‌లు కట్టాం. జగన్ పాలనలో ఒక్క చెక్‌డ్యామ్ కట్టలేదు. 27,866 ఊట చెరువులు, 8.4 లక్షల పంట కుంటలు ఇలా ఎన్నో చర్యలు చేపట్టి రైతాంగ మేలు కోసం టీడీపీ కృషి చేసిందని, వైసీపీ రివర్స్ టెండర్లతో దోచుకుందని ధ్వజమెత్తారు.

### సాగునీటి ప్రాజెక్టులపై అవగాహన లేదు...

బీజేపీ నాయకులు పాకా సత్యనారాయణ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో చిన్న చిన్న ప్రాజెక్టులను కూడా జగన్ రెడ్డి పూర్తి చేయలేకపోయాడు. కొట్టుకు పోయిన గేట్లను కూడా పెట్టలేకపోయాడు. జగన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రాజెక్టులు, సాగునీటి అవసరాలపై అసలు అవగాహన లేదు. అంచనాలు పెంచుకుని దోచుకోవడం మాత్రమే తెలుసు. గడిచిన ఐదేళ్లలో అదనంగా ఒక్క ఎకరాకు సాగునీరు ఇవ్వలేదు. జగన్ రెడ్డికి మళ్లీ అధికారం ఇస్తే రాష్ట్రం పూర్తిగా నాశనం అవుతుంది. ప్రజలు గమనించి రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజల సంక్షేమం కోసం కూటమికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. జనసేన నాయకులు గౌతమ్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో పనిచేసిన ఇరిగేషన్ మంత్రులకు టీఎంసీ అంటే కూడా తెలియదు. రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టులను ముంచారు. బహుళార్థక ప్రాజెక్ట్ పోలవరాన్ని ఒక డ్యామ్‌గా మార్చే పనిగాపెట్టుకున్నాడు. రివర్స్ టెండర్ తో వెలుగొండ ప్రాజెక్ట్ వ్యయాన్ని 8 వేల కోట్లకు పెంచారు. ఖర్చు పెట్టింది 2 వేల కోట్లు అని చెబుతున్నారు. కానీ దానికి కరెంట్ బిల్లులు కూడా కట్టలేని పరిస్థితి అక్కడ ఉంది. జగన్ ప్రాజెక్టులకు 32 వేల కోట్లు ఖర్చు పెట్టాన ని బుకాయిస్తున్నారు. ఎక్కడ ఖర్చు పెట్టారో తెలియదు. జలయజ్ఞం పేరుతో 20 కోట్లను మింగేశారని ఆరోపించారు.

# ఆడబిడ్డలపై వైసీపీ మూకల అసభ్యకర పోస్టులు

- మార్ఫింగ్ చిత్రాలపై ఫిర్యాదు చేసినా ఎఫ్ఐఆర్ లేదు
- ఎఫ్ఐఆర్ నమోదు...భారతీరెడ్డికి మాత్రమే సాధ్యం
- కనీసం ట్విట్టర్ నుంచ్కైనా డిలీట్ చేయించండి
- ఏమి చేశాడని ట్విట్టర్ జోకర్ ఆర్జీవీకి డబ్బు ఇచ్చారు?
- కూటమి వచ్చాక ఈ వ్యవహారాలపై సమగ్ర దర్యాప్తు చేయిస్తాం
- టీడీపీ నేత ఆనం వెంకట రమణారెడ్డి

అమరావతి, మహానాడు:

తెలుగుదేశం పార్టీ ఆడబిడ్డలపై ట్విట్టర్‌లో వైసీపీ మూకలు అసభ్యకరంగా చిత్రాలు పెడుతున్నారని, ఫిర్యాదు చేసి నాలుగు రోజలవుతున్నా నేటికీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనాకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి ఫిర్యాదు చేశా రు. శుక్రవారం అమరావతి సచివాలయంలో సీఈవోను కలిసి తక్షణమే ఈ విషయంపై జోక్యం చేసుకుని మార్ఫింగ్ ఫొటోలను సోషల్ మీడియాలో డిలీట్ చేయించాలని ఆనం కోరారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆనం మాట్లాడారు. ఆడబిడ్డలపై అసభ్యకర పోస్టింగ్‌లు పెడుతున్న సంస్కార హీనులు వైసీపీ మూకలు..వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దిగజారి ప్రవర్తిస్తోంది. తెలుగుదేశం పార్టీకి చెందిన నలుగురు మహిళా నాయకులపై ఘోరంగా అర్ధనగ్న మార్ఫింగ్ చిత్రాలను వైసీపీ సోషల్ మీడియా ట్విట్టర్‌లో సర్క్యులేట్ చేస్తుంటే పోలీసులు ఏమి చేస్తున్నారు? గతంలో ఆర్కె రోజాను ఏదో అన్నారని వాసిరెడ్డి పద్మ బోరున ఏడ్చేసి అన్ని చిత్రపరిశ్రమల నటులతో మాట్లాడిచ్చారు. నేడు నలుగురు ఆడబిడ్డలపై ఇంత దారుణంగా మార్ఫింగ్ చిత్రాలను ప్రచారం చేస్తుంటే ఎక్కడకు పోయింది మహిళా కమిషన్? అంటే తెలుగుదేశం పార్టీలో ఆడబిడ్డలు ఆడబిడ్డలు కాదా అని ప్రశ్నించారు. ఇటువంటివి వ్యవస్థకు మంచిది కాదు, ఇటువంటి ఘోరాలను అరికట్టాల ని, తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు రామ్మోహన్ మిశ్రా మాకు చెప్పారు. రాష్ట్రంలో వైఎస్ పోలీసు యంత్రాంగం మాత్రమే ఉంది. వాళ్లు ఇటువంటి ఫిర్యాదులు తీసుకోరని మిశ్రాకు మేము చెప్పాం. ఆయన మీరు ఇవ్వండి నేను మాట్లాడుతానని మాకు హామీ ఇచ్చారు. ఏలూరు టూటౌన్‌లో మేము ఫిర్యాదు చేస్తే నేటికీ ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. మీరు మారరా అని పోలీసులను ప్రశ్నించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి మీనా కూడా మార్ఫింగ్ చిత్రాలపై చర్యలు తీసుకొని అటువంటి పనులు చేస్తున్న వారిని గుర్తించి అరెస్టు చేయాలని, మార్ఫింగ్ చిత్రాలను డిలీట్ చేయాలని ఏలూరు



పోలీసు కమిషనర్‌కు ఆదేశించారు. కానీ ఎఫ్ఐఆర్ నమోదు కాదు కదా మార్ఫింగ్ చిత్రాలను చేస్తున్న అగంతుకులను పట్టుకుని ప్రశ్నించే ధ్కెర్యం కూడా ఏలూరు టూటౌన్ పోలీసులు చేయడం లేదు. పోలీసు వ్యవస్థ ఎంత దిగజారిపోయిందో అర్థమవుతోందని దుయ్యబట్టారు.

### ముఖ్యమంత్రి సతీమణి భారతీరెడ్డికి నా మనవి...

రాష్ట్రంలో ఈ ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయించగల ఒకే ఒక వ్యక్తి ముఖ్యమంత్రి సతీమణి వై.ఎస్.భారతీరెడ్డి మాత్రమే. మీ పలుకుబడిని ఉపయోగించి ఆడబిడ్డలపై మార్ఫింగ్ చిత్రాలను సోషల్ మీడియాలో నుంచి తొలగించాలని పోలీసులకు చెప్పండి. మీకు ఆడబిడ్డలున్నారు. నాకు ఆడబిడ్డలున్నారు. మనం మనం రాజకీయాలు చేసుకుందాం కానీ, ఆడబిడ్డలపై మార్ఫింగ్ చిత్రాలు సర్క్యులేట్ చేసే నీచ సంస్కృతిని ఉపయోగించి రాజకీయాలు చేయకూడదు. వీలైతే ఇటువంటి పనులు చేస్తున్న వారిని కనిపెట్టి శిక్షించాలని పోలీసులకు చెప్పండని ఆనం కోరారు.

### ఆర్జీవీ లెక్కలు తేలుస్తాం

మాపై మార్ఫింగ్ చిత్రాలు తయారు చేసి వైసీపీ సోషల్ మీడియా సర్క్యులేట్ చేస్తున్నారని ఎన్నికల కమిషన్‌కు వారి బాధను తెలుపుకోవడానికి వచ్చి ఎన్నికల సంఘం భవనం ముందు ఫొటో దిగారు. దానిని ట్విట్టర్ జోకర్ రామ్‌గోపాల్ వర్మ మార్ఫింగ్ చేసి పోస్ట్ చేశాడు. ఆడబిడ్డల గౌరవానికి సంబంధించిన విషయాన్ని కూడా నీచ రాజకీయాలు చేస్తున్నాడు. ఆడబిడ్డల ఫొటోలు మార్ఫింగ్ చేస్తున్న వారిని తిట్టాల్సింది పోయి అతనే మార్ఫింగ్ లు చేస్తున్నాడు. నువ్వేమైనా నితీమంతుడువా వర్మ? అని ప్రశ్నించారు. మార్చి నెలలో రాష్ట్ర ఖజానా నుంచి రూ.67,62,712 ఒకసారి, రూ.47,33,898 మరోసారి వర్మ కంపెనీ ఖాతాలో జమయ్యాయి. న్యూడ్ మోడలింగ్ చేసినందుకు ఈ డబ్బులు ఇచ్చారా? లేదా మోడలర్స్‌ను తీసుకొచ్చి రాష్ట్రంలో షో చేసినందుకు డబ్బులు ఇచ్చారా? మరి ఎందుకు జమయ్యాయి.

# ఇంట్లోనే చెల్లని 'ముద్ర'గడ

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఒకప్పుడు కాపులకు ఆయన పిలుపే ప్రభంజనం. ఆయన పిలిస్తే తునిలో రైలుపట్టాలకెక్కారు. బోగీలు తగులబెట్టారు. పోలీసుస్టేషన్‌ను తగులబెట్టారు. ఆయన కొట్టమంటే చెంచాలతో కంచాలపై చప్పుళ్లు చేశారు. సొంతకులంపై అంత బలమైన 'ముద్ర' ఆయనది. కానీ అది సొంతింట్లో మాత్రం చెల్లడంలేదు. రాష్ట్రంలోని కాపులందరికీ పెద్దదిక్కుగా ఉన్న ఆయన మాట, సొంత కూతురే వినే దిక్కులేదు. పైగా "మా నాన్న వెళుతున్న దారి తప్పు. మా నాన్నను జగన్ వాడుకుని



వదిలేస్తారు. మా నాన్న పవన్‌కు వ్యతిరేకంగా మాట్లాడు తున్నా.. నా మద్దతు మాత్రం పవన్‌కల్యాణ్‌కే"నని ముద్దుల బిడ్డ కుండబద్దలు కొట్టిన అవమానకర పరిస్థితి. ఇదీ స్వయంప్రకటిత కాపుజాతిపిత ముద్రగడ పద్మనాభానికి పిఠాపురంలో ఉన్న పలుకుబడి.

"చెరపకురా చెడేవు" అన్నది పాత సామెత. అది ఇప్పుడు పిఠాపురం ముద్రగడ విషయంలో నిజమయింది. కాపుజాతి పితగా తనకు తాను భావించుకునే మాజీమంత్రి, కొద్దికాలం క్రితమే వైసీపీ తీర్థం పుచ్చుకున్న ముద్రగడ పద్మనాభం సొంతింట్లోనే, 'ఫ్యాను' తిరగని వైనం ఆయన గాలి తీసింది. కాపుల్లో బోలెడు ఇమేజ్ ఉన్న ముద్రగడను రంగంలో దింపితే, కాపుల ఓట్లు చీల్చవచ్చన్న వైసీపీ వ్యూహం ఎదురు తిరిగింది. ముద్రగడను ముందుపెట్టి జనసేన చీఫ్ పవన్‌ను, పిఠాపురంలో ఓడిద్దామన్న జగన్ కల బోల్తాపడింది.

ముద్రగడ సొంత కుమార్తెనే.. నా తండ్రి మాటలు నమ్మ వద్దని వీడియో రిలీజు చేసి, స్వయంప్రకటిత కాపుజాతిపిత పరువు పిఠాపురానికెక్కించారు. దీనితో 'సొంత ఇంట్లోనే చెల్లని ముద్రగడ బయట కాపుల ఓట్లు ఏం సాధిస్తారు? అసలు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారు? సొంత బిడ్డనే ఒప్పించలేని ఆయన కాపులందరిని ఎలా ఒప్పిస్తారు? ఆయన అడిగితే మాత్రం ఎవరు ఓట్లేస్తారు'అన్న ప్రశ్నలు తెరపైకి వచ్చాయి.

తన తండ్రి ముద్రగడ పద్మనాభం మాటలు నమ్మవద్దని ఆయన కూతురు క్రాంతి వీడియో ద్వారా ఇచ్చిన పిలుపు రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోంది. తండ్రిపై కూతురు తిరుగుబాటుతో, కాపుల్లో ముద్రగడ ఇమేజీని భారీగా డామేజీ చేసింది. ఇంతకూ ముద్రగడ బిడ్డ క్రాంతి ఏమన్నారంటే..

"పిఠాపురంలో పవన్ కల్యాణ్‌ను ఓడించేందుకు వైసీపీ నేతలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. వైసీపీ అభ్యర్థి వంగా గీత విజయం కోసం తన తండ్రి పనిచేయొచ్చు, కష్ట పడొచ్చు తప్పు లేదు. జగన్ మెప్పు కోసం పవన్ కల్యాణ్ మీద మాట్లాడు తున్న భాష మాత్రం సరికాదు. పవన్ కల్యాణ్, ఆయన అభిమానులను కించపరిచేలా మాట్లాడటం తగదు. ముద్రగడ తీరు మార్చుకోవాలి. పవన్ కల్యాణ్‌ను తిట్టడం వల్ల ఒరిగేదేమి లేదు. ఎన్నికల సమయంలో ముద్రగడను సీఎం జగన్ వాడుతున్నారు. ఆ తర్వాత ముద్రగడ ఎటు కాకుండా పోవడం ఖాయం. ఈ విషయం ముద్రగడ తెలుసుకుంటే మంచిది. పవన్ కల్యాణ్ గెలుపు కోసం నా వంతుగా కృషి చేస్తా" అని క్రాంతి భారతి అన్నారు.

పాలకులపై తిరుగుబాటు చేసే తనపైనే.. తన సొంతిట్లోనే.. అదీ సొంత కూతురే తిరుగుబాటు చేయడంతో, ముద్రగడ ఖంగుతినాల్సి వచ్చింది. తర్వాత తేరుకుని నా కూతురు నా ప్రాపర్టీ కాదు అని వివరణ ఇచ్చుకోవలసిన దుస్థితి. కూతురు వ్యాఖ్యలపై ముద్రగడ ఏమన్నారంటే..

"నా కూతురి వ్యాఖ్యలకు భయపడను. నా కూతురు నా ప్రాపర్టీ కాదు" అని ముద్రగడ పద్మనాభం అన్నారు. తన కూతురికి పెళ్లి అవ్వకముందు నా ప్రాపర్టీ.. పెళ్లి అయ్యాక అత్తగారి ప్రాపర్టీ అని వ్యాఖ్యానించారు. " నా కూతురు చేత వీడియో రిలీజ్ చేయించారు. ఎవరు బెదిరించినా బెదిరిపోను జగన్‌కి సేవకుడిగా ఉంటాను. నా కూతురికి నాకు మధ్య చిచ్చు పెట్టాలని చూశారు. బెదిరిపోను. ఇదే పరిస్థితి రేపు పెండెం దొరబాబుకి రావచ్చు" అని ముద్రగడ పద్మనాభం అన్నారు.

తాజా పరిణామాలు ముద్రగడకు, సొంతింట్లోనే పలుకు బడి లేదని.. సొంత కూతురితోనే వైసీపీకి ఓటు వేయించలేని ఆయన, ఇక కాపులతో ఎలా ఓట్లు వేయించగలరన్న ప్రశ్నలను తెరపైకి తెచ్చాయి. అటు వైసీపీ కూడా తాజా పరిణామాలతో తలపట్టుకోవలసివచ్చింది. ముద్రగడను ముందుపెట్టి.. పవన్ కాపుల ఓట్లకు గండికొట్టించాలన్న వ్యూహం తిరగబడటంతో, ఇక ఆయనను పక్కనపెట్టడమే మంచిదన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

# మల్లెపూల రైతుల కష్టాలు తెలుసు...

- కూటమి ప్రభుత్వంలో సమస్యలు పరిష్కరిస్తాం
- దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి భరోసా

దర్శి, మహానాడు:

దర్శి మండలం చలివేంద్ర, అబ్బాయిపాలెం, నడిమిపల్లి, కొత్తూరు, వెంకటాచలంపల్లి, తానంచింతల గ్రామాల లో శు క్రవారం శుక్రవారం ఉదయం టీడీపీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వెంకటాచలం పల్లె కొత్తూరు గ్రామంలో మల్లెపూల తోటలోకి వెళ్లి రైతు వేదన విన్నారు. మారెడ్డి శ్రీనివాసరావు అనే రైతు మాట్లాడుతూ ఒక ఎకరం మల్లెతోట వేశానని, కేవలం కిలో రూ.100 కావడంతో గిట్టుబాటు కావడం లేదని చెప్పాడు. అదేవిధంగా మల్లెపూలు కోసే వ్యవసాయ కూలీలు తమ గోడు చెప్పుకున్నారు. కూలి కూడా రావడం లేదని ధరలు లేనప్పుడు రైతులు కూడా ఇవ్వడం కష్టమవుతుందని తెలిపారు. కొనబోతే కొరివి అమ్మబోతే అడవి లాగే ఉందని వివరించారు. టీడీపీ ప్రభుత్వంలో రైతులకు న్యాయం జరుగుతుందని భావిస్తున్నా మని తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ మల్లెపూల తోటల రైతుల సమస్యలు తెలుసు. కరెంటు కోతలు, సాగునీటి సమస్యలు, ధరలు లేకపోవడంతో వారు పడుతున్న వేదనను నేను అర్థం చేసుకున్నాను. నేను రైతు కుటుంబం



నుంచి వచ్చిన గొట్టిపాటి ఆడబిడ్డను. రాబోయే టీడీపీ ప్రభుత్వంలో మీ కష్టాలు తీరుతాయి. రైతులకు సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించి గిట్టుబాటు ధరలు ఉండే విధంగా మన ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. అంతేకాక రైతుకు అండగా నేనున్నానంటూ మల్లెపూలు కొన్నారు. 13న జరిగే ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దర్శి మండలం లోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

# ముస్లిం రిజర్వేషన్ల రద్దు పిటిషన్ వేయించింది నువ్వేగా జగన్...

- ఆర్.కృష్ణయ్య వేసిన పిటిషన్ ఎందుకు వెనక్కి తీసుకోలేదు?
- సుప్రీంకోర్టులో కేసు ఇంకా కొనసాగుతోంది
- ఆర్థిక, సామాజిక వెనుకబాటు ప్రాతిపదికనే రిజర్వేషన్లు
- ముస్లిం రిజర్వేషన్లను కాపాడిరది చంద్రబాబే
- ఈ అంశం ఆర్టికల్ 16 ప్రకారం రాష్ట్ర పరిధిలోనిది
- టీడీపీ నేత, ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్

మంగళగిరి, మహానాడు

ముస్లింలకు మత ప్రాతిపదికన ఇచ్చిన రిజర్వేషన్లు రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది వైసీపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య కాదా అని సీఎం జగన్‌ను ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్ ప్రశ్నించారు. మంగళగిరి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 4 శాతం రిజర్వేషన్లు రద్దు చేయాలని సుప్రీంకోర్టులో కృష్ణయ్యతో పిటిషన్ వేయించారు. ఆ కేసు సుప్రీంకోర్టులో నడుస్తోంది. 4 శాతం రిజర్వేషన్ ఇచ్చినప్పుడు వారిని ఓబీసీలుగా పరిగణించి ముస్లింలకు ఇవ్వలేదని, మతపరమైన రిజర్వేషన్లు కాదన్నారు. ముస్లింలు సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనంతో ప్రజాస్వామ్యయుతంగా వచ్చాయని వివరించారు. ముస్లింలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారు. ముస్లింలలో అత్యధిక శాతం విద్య, ఉపాధి, ఆరోగ్య, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు. అందుకోసమే రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. ఇది రాజ్యాంగం ఆర్టికల్ 16 సబ్ క్లాజ్ 4 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించింది.

### ముస్లిం వ్యతిరేకి ఆర్.కృష్ణయ్యకు ఎంపీ పదవి ఇచ్చారు...

ముస్లిం వ్యతిరేకి అయిన ఆర్.కృష్ణయ్య ను తెలంగాణ నుంచి తీసుకొచ్చి ఎంపీ పదవి కట్టబెట్టింది జగన్ కాదా? ముస్లింలకు వ్యతిరేకంగా ఇది మా ఓబీసీ, బీసీల రిజర్వేషన్‌కు దెబ్బతీస్తుందని చెప్పి వాదించారు. దానిపై కోర్టుకు వెళ్లారు. చంద్రబాబు పాలనలో నేను మైనార్టీ కమిషనర్‌గా, సెక్రటరీగా పనిచేశాను. ఆ సమయంలో చంద్రబాబు ముస్లింల రిజర్వేషన్ల పరిరక్షణ కోసం రూ.5 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించారు. సుప్రీం కోర్టులో ప్రముఖ లాయర్లను పెట్టారని గుర్తుచేశారు.

### వైసీపీ ఎందుకు పిటిషన్ వెనక్కి తీసుకోలేదు

ఆర్.కృష్ణయ్యకు చెప్పి రిజర్వేషన్ రద్దుకు వేసిన పిటిషన్‌ను ఎందుకు వెనక్కుతీసుకోవడం లేదు. దీనికి సీఎం, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు జవాబు చెప్పాలి. అందరు ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ఇవ్వలేదు. కేవలం వెనుకబాటుతనం ఉన్న వారికి మాత్రమే వర్తిస్తుంది. సయ్యద్, మహమ్మద్, పఠాన్‌లకు 4 శాతం రిజర్వేషన్ ఇవ్వలేదన్నారు. ముస్లింలంతా టీడీపీకి



అండగా ఉన్నారన్న అక్కసుతో రిజర్వేషన్లపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శించారు.

### పక్క రాష్ట్రాల్లో సానుకూలత

పక్క రాష్ట్రం కర్నాటక 4 శాతం రిజర్వేషన్ బదలాయిస్తామంది. సుప్రీంకోర్టు దాన్ని తప్పుపట్టింది. దాంతో దానిని ఆపింది. తమిళనాడులో 68 శాతం దాటి ఎస్టీలకు రిజర్వేషన్లు ఇచ్చారు. 9వ షెడ్యూల్‌లో చేర్చారు. అక్కడ 3.5 శాతం రిజర్వేషన్ ఉంది. కేరళలో 8 శాతం రిజర్వేషన్ ఉంది. మొన్న మరాఠాలకు రిజర్వేషన్ 50 దాటినప్పుడు నీలం సాహ్నీ కేసులో 50 శాతం రిజర్వేషన్ దాటకూడదని చెప్పినప్పుడు సుప్రీంకోర్టు కలుగజేసుకుంది. ముస్లింలు రిజర్వేషన్లపై అపోహ పడాల్సిన పనిలేదని, ముస్లిం రిజర్వేషన్లు నాడు కాపాడిరది చంద్రబాబే...ఆయనే ఇప్పుడు కూడా కొనసాగిస్తారని వివరించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 04, మే 2024



# ఎన్నాళ్లీ కుల,మతాల పేరుతో కుంపట్లు?

(మొదటిపేజీ తరువాయి..)

యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు.

నంద్యాల రాణి-మహారాణి గ్రౌండ్స్ లో జరిగిన యువగళం



సభకు ప్రముఖ జర్నలిస్టు షేక్ నిజాం వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ కూటమి మ్యానిఫెస్టోకు బిజెపి ఆమోదం లేదంటున్న వాదనను తిప్పికొట్టారు. జాతీయపార్టీగా బిజెపి మ్యానిఫెస్టో ఉంటుందని, ఎన్డీఎ మిత్రపక్షాలు ఉన్నచోట్ల ప్రత్యేక మ్యానిపెస్టో ఉంటుందని బిజెపి అగ్రనేతలు ఇప్పటికే స్పష్టంచేసిన విషయాన్ని గుర్తుచేశారు. మేలుకోండి ఆంధ్రులారా... మనకు ఆత్మగౌరవం, పట్టుదల లేవా? రాజధానిని నిర్మించుకోలేమా?

ఎన్నాళ్లు కులం, మతం పేరుతో చీలికలు? మనందరం గర్వపడేలా రాజధాని నిర్మించుకోవాలి. ఉద్యోగం, ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు వలసవెళ్లే పరిస్థితి మారాలి. ఈసారి ఎన్నికల్లో 40లక్షలమంది తొలిసారి ఓటర్లు ఉన్నారు. మీ ఓటుపైనే రాష్ట్ర భవిత ఆధారపడి ఉంది. కలసికట్టుగా కూటమి అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి బాటలు వేసుకోండి. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలిసంతకం మెగా డిఎస్సీపైనే. యూనిఫైడ్ పోర్టల్, జాబ్ నోటిఫికేషన్ తెస్తాం. ప్యూన్ నుంచి గ్రూప్-1 వరకు సింగిల్ నోటిఫికేషన్ తో క్యాలెండర్ ఇస్తాం. అయిదేళ్లలో ఖాళీగా ఉద్యోగాలన్నీ భర్తీచేస్తాం.

### జగన్ చేసిన తప్పుకు చర్యలు తప్పవు!

టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ జగన్మోహన్ రెడ్డిని ఇబ్బంది పెట్టలేదు. వైకాపా నాయకులను ఇబ్బంది పెట్టలేదు. జగన్మోహన్ రెడ్డి మాత్రం ఏ తప్పూ చేయని చంద్రబాబు నాయుడును 53 రోజులు జైల్లో పెట్టారు. జైల్లో ఉన్నా, బయట ఉన్నా సింహం సింహమే. అందుకే జగన్ ను వేటాడేందుకు వచ్చింది ఆ సింహం. చంద్రబాబు జగన్ ను వదిలిపెట్టారు. చేసిన ప్రతి తప్పుకు మేం చర్యలు తీసుకుంటాం,

మీతరపున పోరాడినందుకు నాపై 23కేసులు పెట్టారు. ఆనాడే చెప్పా. ఈ లోకేష్ తగ్గేదే లేదని. బాంబులకే భయపడలేదు, చిల్లరకేసులకు భయపడతామా? జగన్ భయం మా బ్లడ్ లో లేదు. మరో నెలరోజులు మాత్రమే. నెలలో అప్పుల అప్పారావు తాడేపల్లి కొంపలో ముసుగు వేసుకొని పడుకోవడం ఖాయం. అయిదేళ్లలో ప్రజలపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తేసే బాధ్యత నాది.

### ముస్లిం సోదరులు తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు

వాజ్ పేయి హయాంలో, 2014లో బిజెపితో మేం కలిసి పనిచేశాం. ముస్లింలు ఏనాడైనా ఇబ్బంది పడ్డారా? అధికారంలోకి వచ్చాక మైనారిటీలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. జగన్ ప్రభుత్వ హయాంలో నంద్యాలలో అబ్దుల్ సలామ్ కుటుంబం వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకుంది. పలమనేరు మిస్బాను ఆత్మహత్యకు ప్రేరేపించారు. రాష్ట్రంలో వేలాదిమంది ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపై దాడులు జరిగాయి. చంద్రబాబు హయాంలో ఒంగోలు జిల్లాలో ఒక మైనారిటీ బాలికపై అత్యాచారం జరిగితే భయపడి నిందితుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు.

గూండాలు, రౌడీషీటర్లు, కామాంధులకు చంద్రబాబు అంటే భయం. మేం అధికారంలోకి వచ్చాక ముస్లిం సోదరులను వేధించిన రౌడీలనువదిలిపెట్టం. ఎంక్వయిరీ వేస్తాం, ఆయా ఘటనల వెనుక ఉన్నవారందరికీ శిక్ష పడే బాధ్యత నేను తీసుకుంటా. మైనారిటీల్లో నిరుపేదలు అధికంగా ఉన్నారు. ఎన్టీఆర్ మైనారిటీ సోదరులకోసం తొలిసారి మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు.

చంద్రబాబు హయాంలో హజ్ సబ్సిడీ, రంజాన్ తోఫా, మసీదులకు రంగులకు డబ్బులు, దుల్హాన్ పథకం ఇచ్చారు. ఇవన్నీ ఎన్నికల కోసం చేసింది కాదు. చిత్తశుద్ధితో ముస్లింలో పేదరిక నిర్మూలనకు కృషిచేశారు. పార్లమెంటులో సిఎఎ బిల్లు ప్రవేశపెట్టినపుడు వైసిపి ఎంపిలంతా ఓట్లువేశారు. సిఎఎ ను సమర్థిస్తూ విజయసాయి మాట్లాడారు. వైసిపి నాయకుల తప్పుడు ప్రచారంపై ముస్లింలు అప్రమత్తంగా ఉండాలి.

### వందరోజుల్లో గంజాయిపై ఉక్కుపాదం

చంద్రబాబు, జగన్మోహన్ రెడ్డి నడుమ వ్యత్యాసాన్ని యువత ఆలోచించాలి. చంద్రబాబు నిర్మిస్తే, జగన్ కూలగొట్టాడు. అమరావతిని విధ్వంసం చేశారు. చంద్రబాబు పోలవరం 72శాతం పూర్తిచేస్తే జగన్ నాశనం చేశారు. పేదప్రజలకు చంద్రబాబు టిడ్కో ఇళ్లుకడితే జగన్ తన ఇంటిముందు



పేదల ఇళ్లు కూలగొట్టారు. ఎపిలో అనంతబాబు, విజయసాయి, జగన్ కలిసి గంజాయిని అరకులో పండించి వీధివీధినా అమ్ముతున్నారు. ఆ సొమ్మంతా తాడేపల్లి కొంపకు వెళ్తుంది. గంజాయితో ఒక తరం నాశనం అవుతుంది.

చంద్రగిరి నియోజకవర్గంలో తల్లిని కలిశారు. గంజాయి బానిసను చేసి తన కుమార్తెను 40రోజులు వాడుకున్నారని కన్నీళ్లు పెట్టింది. రాష్ట్రంలో ఎక్కడికెళ్లినా గంజాయే. గంజాయి మత్తులో ఎమ్మెల్సీ అనంతబాబు దళితడ్రైవర్ సుబ్రహ్మణ్యంను కొట్టిచంపి, శవాన్ని డోర్ డెలివరీ చేశాడు. అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో గంజాయిపై ఉక్కుపాదం మోపి కన్పించకుండా చేస్తాం.

### ప్రజల ఆస్తులు కొట్టేసేందుకు జగన్ కుట్ర

ముఖ్యమంత్రి జగన్ అప్పుల అప్పారావు మాదిరి తయారయ్యారు. ప్రభుత్వానికి చెందిన స్థలాలు సచివాలయం, అసెంబ్లీ, మనం నడిచే రోడ్లుకూడా తాకట్టుపెట్టారు. మనభూములను తాకట్టుపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. తాత ముత్తాతలు, తల్లిదండ్రులు ఇచ్చిన భూముల సర్వేరాళ్లపైన, పాస్ బుక్కులపై అప్పుల అప్పారావు ఫోటోలు వేస్తున్నారు. తాజాగా ప్రజల ఆస్తులు కొల్లగొట్టేందుకు యాక్ట్ తెచ్చారు. ఆ చట్టంతో అనేక అనేక ఇబ్బందులు ఉన్నాయి.

అధికారులే వివాదాలు పరిష్కరిస్తారట. కోర్టుకు వెళ్లే అవకాశం కూడా లేదు. ఈ చట్టం చాలా ప్రమాదకరమైంది. ఇళ్లు, భూములు వైసిపి నాయకుల పేరుపై రాసేందుకే ఈ నల్ల చట్టం. అందుకే ఈ చట్టాన్ని రద్దుచేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. జగన్ మీ భూములు తీసుకుని తాకట్టు పెట్టడానికి ఇటీవల మీ బిడ్డనంటున్నాడు... పొరపాటున ఓటువేస్తే ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదు.

### 31మంది ఎంపిలను ఇస్తే ఏం సాధించారు?

2014లో ఎపి విభజన జరిగింది. కట్టుబట్టలతో మెడబట్టి బయటకు గెంటారు. 62 సంవత్సరాలు అభివృద్ధి చేసుకున్నాం. అసెంబ్లీ, సచివాలయం హైదరాబాద్ లోనే ఉండిపోయాయి. ఆనాడు 5కోట్లమందిని ఒప్పించి చంద్రబాబు అమరావతిని రాజధానిగా నిర్ణయించారు. టిడిపి అధికారంలో ఉన్నపుడు ప్రతిరోజూ పెట్టుబడులు వార్తలే కన్పించేవి, ఫాక్స్ కాన్, సెల్ కాన్, కియా వంటి పరిశ్రమలతో 6లక్షలమందికి ఉద్యోగాలు వచ్చాయి. 15లక్షల కోట్ల పెట్టుబడులు, 35లక్షల ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందం చేసుకున్నాం.

కర్నూలు జిల్లాలో ఓర్వకల్లులో ఎయిర్ పోర్టు, జైన్ ఇరిగేషన్, మెగా సీడ్ పార్కు, సోలార్ పవర్, ఉర్దూ యూనివర్సిటీ తెచ్చింది తెలుగుదేశం పార్టీ. 2019లో ఒక్క అవకాశం మాయలో పడి మోసపోయాం. జగన్ కు ఒక్క అవకాశమిస్తే 2.30లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తానని అన్నాడు. మెగా డిఎస్సీ అన్నాడు, కానిస్టేబుల్ పోస్టులు భర్తీ అన్నాడు. అయిదేళ్లలో ఒకే ఒక జాబ్ లెస్ క్యాలెండర్ ఇచ్చారు. వైసిపికి గత ఎన్నికల్లో 31మంది ఎంపిలను ఇస్తే ఏనాడైనా రాష్ట్రం సమస్యలపై మాట్లాడారా? ప్రత్యేక హోదా, పోలవరం, వెనుకబడిననిధుల గురించి ఎందుకు మాట్లాడలేదు?

### రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం

జగన్ మూడుముక్కలాటతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. మూడురాజధానులని కర్నూలులో ఒక్క ఇటుక వేయలేదు. అమరావతినిసర్వనాశనం చేశారు. విశాఖలో 500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్నాడు. అదే డబ్బుతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అయ్యేవి. జగన్ వచ్చాక పిపిఎలు రద్దుచేశారు. అమరాజా, లులూ వంటి పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. ఈనాడు ఎపి యువత ఉద్యోగాల కోసం పక్కరాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి. 2019లో కర్నూలు జిల్లాలో 2ఎంపిలు, 14 మంది ఎమ్మెల్యేలు వైసిపికి ఇచ్చారు.

ఒక్క పరిశ్రమ, ఒక్క ఉద్యోగం, ఒక్క సాగునీటి ప్రాజెక్టు పూర్తిచేశారా? యువగళం పాదయాత్రలో రాయలసీమ కష్టాలు చూశాకే మిషన్ రాయలసీమ ప్రకటించాను. రాయలసీమను ప్రపంచానికే హార్టికల్చర్ హబ్ గా మారుస్తాం. పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేసి సస్యశ్యామలం చేస్తాం, 90శాతం సబ్సిడీతో డ్రిప్, రెన్యువల్ ఎనర్జీ, స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దుతాం. పాడిరైతులను ఆదుకుంటాం. యువకులను మెరుగైన అవకాశాలు కల్పిస్తాం. టిడిపి-జనసేన ప్రభుత్వం వచ్చాక మొదటి సంతకం మెగా డిఎస్సీ. అయిదేళ్లలో పెండింగ్ పోస్టుల భర్తీ. 38వేల టీచర్ పోస్టులు భర్తీచేశాం. సూపర్ సిక్స్ లో మొదటిహామీ 20లక్షల ఉద్యోగాల బాధ్యత మేం తీసుకుంటాం. ఉద్యోగాలు వచ్చేవరకు 3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం.

### ప్రశాంత నంద్యాల కోసం ఫరూక్,శబరిలను గెలిపించండి

నంద్యాల యూత్ పవర్ అదిరిపోయింది. నందీశ్వరులు తపసు చేసిన నేల నంద్యాల. స్వాతంత్ర్య యోధులు ఉయ్యాల నరసింహారెడ్డి నడయాడిన నేల, పివి నరసింహారావును దేశానికి ప్రదానిని చేసిన గడ్డ నంద్యాల గడ్డ. ఈ గడ్డపై యువగళం యాత్ర చేశా. ఈరోజు యువగళం సభలో పాల్గొనడం ఆనందంగా ఉంది. 2014-19 మధ్య 1500కోట్లతో నంద్యలను అభివృద్ధి చేశాం. 10వేల టిడ్కో ఇళ్లు కట్టించాం.



అయినా 2019లో సండే ఎమ్మెల్యేని గెలిపించారు. ఒక్క అభివృద్ధి కార్యక్రమం, ఒక్క పరిశ్రమ రాలేదు.

ఎంపి బ్రహ్మానందరెడ్డి కల్తీ విత్తనాలతో రైతులు నష్టపోయారు. అధికారంలోకి వచ్చాక కల్తీవిత్తనాలపై చర్యలు తీసుకుంటాం. రాబోయే ఎన్నికల్లో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్ ఎంపి అభ్యర్థి శబరిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి. శబరి ఒక డాక్టర్. నంద్యాల గళాన్ని పార్లమెంటులో విన్పిస్తారు.

ప్రజలకు సేవ చేయాలని వచ్చారు. ప్రశాంతతకు మారుపేరైన నంద్యాలలో వైసిపి వచ్చాక 15 మర్డర్లు జరిగాయి. కానిస్టేబుల్ సురేంద్రను తరిమితరిమి చంపారు. మళ్లీ నంద్యాలను ప్రశాంత నిలయంగా మారాలంటే ఫరూక్, శబరిలను అత్యధిక మెజారిటీతో గెలిపించండి.

---

## గెలుపే లక్ష్యంగా
# పని చేయాలి

### విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి

**విజయవాడ,మహానాడు:** ఎన్డీయే కూటమిని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. టీడీపీ ఉత్తరాంధ్ర జిల్లాల పరిశీలకులు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న నివాసంలో శుక్రవారం డివిజన్ ఇన్ చార్జ్ లు, బూత్ కన్వీనర్లతో సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో మచిలీపట్నం మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణ, సుజనా చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రతి డివిజన్ లోని ఏరియా కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతి ఒక్క ఓటరును వ్యక్తిగతంగా కలుసుకోవాలన్నారు. కూటమి గెలుపే లక్ష్యంగా బీజేపీ, టీడీపీ, జనసేన శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు.

చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధిని, జగన్ అయిదేళ్ల






పాలనలో జరిగిన విధ్వంసాన్ని ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించారు. వచ్చే ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని, అందరూ ఐక్యంగా ఉండి ఎన్డీయే కూటమి గెలుపునకు సహకరించి అరాచక పాలనను అంతం చేయాలని సుజనా విజ్ఞప్తి చేశారు.

### జగన్ పనైపోయింది: బుద్దా వెంకన్న

వైసీపీ ప్రజాదరణ కోల్పోతోందని, పెద్ద ఎత్తున వైసీపీ కార్యకర్తలు కూటమిలో చేరుతున్నారని బుద్దా వెంకన్న అన్నారు. విద్యాధరపురం 39వ డివిజన్ లోని వన్ టౌన్ శివాలయం ట్రస్ట్ బోర్డ్ నెంబర్ నాగమణి సహా రెండు వందల మంది కార్యకర్తలు బుద్దా వెంకన్న నివాసంలో టీడీపీ మాజీ ఫ్లోర్ లీడర్ గుండారపు హరిబాబు, డివిజన్ టీడీపీ అధ్యక్షులు రేగళ్ళ లక్ష్మణరావు ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వీరికి సుజనా చౌదరి, కొనకళ్ళ నారాయణ కండువాలు కప్పి ఆహ్వానించారు. అరాచక పాలనను ప్రజలు వదిలించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని బుద్దా వెంకన్న అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధికారి ప్రతినిధి నాగుల్ మీరా, 39 డివిజన్ టీడీపీ అధ్యక్షురాలు పద్మ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# సైనికుడిలా పనిచేస్తా .. ఆశీర్వదించండి

### బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి

**విజయవాడ,మహానాడు:** ప్రజలు ఆశీర్వదిస్తే సైనికుడిలా పని చేసి విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వస్తానని బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. మండల



బీజేపీ అధ్యక్షుడు కంచంపల్లి హరి నారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 53వ డివిజన్ బీజేపీ కార్యాలయాన్ని శుక్రవారం సుజనా చౌదరి ప్రారంభించారు.ఎన్నికల్లో ప్రజలందరూ తనకు ఓటు వేసి గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సూపర్ సిక్స్ పథకాలను ఎన్డీయే కూటమి మేనిఫెస్టోను రూపొందించామన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న వైసీపీకి ఓటుతో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నానని తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధి కోసం సేవకుడిలా కష్టపడతానన్నారు.

ప్రజలందరూ భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు



అడ్డూరి శ్రీరామ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల గోవింద్, 53వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి భాస్కర్, మహదేవ్ సురేష్, 52వ డివిజన్ అధ్యక్షుడు పగడాల లక్ష్మణ్, బీజేపీ డివిజన్ అధ్యక్షురాలు ఒమ్మి అన్నపూర్ణ, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 04, మే 2024



# మళ్లీ జన్మంటూ ఉంటే తెలుగుగడ్డపైనే పుడతా

- బందిపోటుకు ప్రజలకు మధ్య జరుగుతున్న యుద్ధం
- ఇవి ధర్మం, అధర్మం, విధ్వంసం-అభివృద్ధికి జరిగే ఎన్నికలు
- సైకో మళ్లీ వస్తే రాష్ట్రానికి ప్రజలకు భవిష్యత్తు ఉండదు ఆస్తులకు రక్షణ ఉండదు
- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపైనే రెండవ సంతకం
- ముస్లింల 4 శాతం రిజర్వేషన్లు కాపాడే బాధ్యత నాది
- నెల్లూరు-తిరుపతి-చెన్నైని ట్రైసిటీగా అభివృద్ధి చేస్తాం
- నెల్లూరు ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

**నెల్లూరు:**

వచ్చే ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా రావు. విధ్వంసకారుడు, బందిపోటు దొంగ రాష్ట్రంలో ఉన్నాడు. విధ్వంసకారుడిని తరిమేయడానికి సిద్ధంగా ఉన్నారా? యువత భవిష్యత్ నాదీ భాద్యత, పవన్ ది బాధ్యత. ఈ ఎన్నికల్లో 160కి పైగా అసెంబ్లీ, 25 ఎంపీ స్థానాలు గెలుస్తాం. రాష్ట్రాభివృద్ధి కోసం, తెలుగు జాతి అభ్యున్నతి కోసం సైకోను రాష్ట్రం నుంచి సాగనంపాలి. ఇవి ధర్మం, అధర్మం, విధ్వంసం-అభివృద్ధికి జరిగే ఎన్నికలు. జగన్ అహంకారానికి ప్రజల ఆశలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు. రాతియుగం పోవాలి.. స్వర్ణయుగం రావాలి.

బందిపోటుకు, ఐదు కోట్ల ప్రజానీకానికి జరిగే ఎన్నికలు. రేపటి నుంచి పోస్టల్ బ్యాలెట్లు ప్రారంభమవుతున్నాయి. ఉద్యోగులంతా 100 కి 100 శాతం ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలి. డబ్బులతో, కుట్రతో రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. వందల కోట్లు ఖర్చు చేసినా మీరు వైసీపీ ఓటేస్తారా? మీకు ఎంత ఇచ్చినా అవన్నీ మీ డబ్బులే. ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ లో దోచుకున్నవే. మీకు రూ. 10 ఇచ్చి రూ. 100 కొట్టేస్తున్నారు.

### ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపైనే రెండవ సంతకం

పాసు పుస్తకాలపై జగన్ బొమ్మేంటి? జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు తీసుకువచ్చారు. ఈ చట్టం వస్తే పట్టాదారు పాసు పుస్తకం ఉండదు.. పత్రాలు ఉండవు. భూముల రికార్డులన్నీ ఆన్ లైన్ లోనే ఉంటాయి, ఆస్తులు అమ్మాలన్నా.. కొనాలన్నా జగన్ అనుమతి కావాలి. ప్రజల ఆస్తులపై జగన్ పెత్తనం ఎందుకు? దుర్మార్గుడు మళ్లీ గెలిస్తే ప్రజలకు భవిష్యత్తు లేదు.. ఆస్తులకు భద్రత లేదు. అధికారంకలోకి రాగానే మొదటి సంతకం మెగా డీఎస్సీపైన, రెండవ సంతం ల్యాంట్ టైట్లింగ్ యాక్ట్ రద్దు పైనా పెడతా.

### ముస్లింల రిజర్వేషన్లు కాపాడే బాధ్యత నాది

ముస్లింల 4 శాతం రిజర్వేషన్లు కాపాడుతాం. ముస్లింలకు ప్రత్యేక బడ్జెట్ తీసుకొస్తాం. ముస్లింలకు హజ్ హౌస్ నిర్మిస్తాం. మక్కా యాత్రకు రూ. లక్ష ఆర్థిక సాయం చేస్తాం. రంజాన్ తోఫా, దుల్హన్ పునరుద్దరిస్తాం. మౌజన్, ఇమాం లకు గౌరవ



వేతనం పెంచుతాం. వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదని పవన్ పొత్తుకు ముందుకొచ్చారు. రాష్ట్రం కోసం మూడు పార్టీలు త్యాగం చేశాయి. రాష్ట్రంలో వార్ వన్ సైడ్ అయింది, ప్రజలు గెలబోతున్నారు, రాష్ట్రం నిలుస్తుంది పిల్లల భవిష్యత్తు బంగారమయం అవుతుంది.

### జగన్ కంటే రెట్టింపు సంక్షేమం అందిస్తాం

మేము వస్తే సంక్షేమ పథకాలు రద్దవుతాయని జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. జగన్ ఇచ్చేది రూ. 10 దోచేది రూ. 100. మేం ఆదాయం పెంచి సంక్షేమం ఇస్తాం. ఆడబిడ్డకి ప్రతి నెల రూ. 1500 ఇస్తాం. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా...ఒక్కొక్కరికి రూ. 15000 ఇస్తాం. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. కూటమి వచ్చాక మెగా డిఎస్సీపై తొలి సంతకం చేస్తాను.

ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. నెలకు నిరుద్యోగ యువతకు రూ. 3 వేలు భృతి అందజేస్తాం. రైతును రాజుగా చేస్తాం. ఏప్రిల్ నుంచి 4 వేల పింఛన్ అందజేస్తాం. దివ్యాంగులకు రూ. 6 వేల పింఛన్ అందజేస్తాం. జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు. లక్షన్నర మంది సచివాలయం సిబ్బందితో పింఛన్లు ఇవ్వవచ్చు. పింఛన్ల పేరుతో 33 మంది వృద్ధులను చంపేశారు. పింఛన్లు బ్యాంకుల్లో జమ చేసి వృద్ధులకు ఇబ్బంది పెట్టారు.

చంద్రన్న భీమా కింద ప్రమాధ మరణానికి రూ. 10 లక్షలు, సహజ మరణానికి రూ. 5 లక్షలిస్తాం. ఆర్యోగ భీమా ప్రతి ఒక్కరికి రూ. 25 లక్షలిస్తాం. నాయి బ్రాహ్మణులకు న్యాయం చేస్తాం. కూటమి వచ్చాక బీసీ డిక్లరేషన్ తీసుకువస్తాం. బీసీలకు ఐదేళ్లలో రూ. 1.5 లక్షల కోట్లు ఖర్చు



పెడతాం. కాపుల సంక్షేమానికి రూ. 15 వేల కోట్లు బడ్జెట్ లో పెట్టాం. క్రిష్టియన్లు సంక్షేమం కూడా చూస్తాం. రవాణ రంగ డ్రైవర్లకు ఏడాదికి రూ. 15 వేలిస్తాం. యువతకు చేయూతనిచ్చి బంగారు భవిష్యత్తు ఇస్తాం. స్కిల్ గణన చేసి యవతకు శిక్షణ ఇస్తాం.

### వేమిరెడ్డికి విజయాసాయిరెడ్డికి పోలికా

పవన్ రాజకీయాల్లో స్ట్రగుల్ అయ్యాడు, పోరాడాడు, నిలదొక్కుకున్నాడు. అది జీవితం నేర్పిన గుణపాఠం సరైన సమయంలో సరైన నిర్ణయం ముందుకు తీసుకెళ్తుంది. నారాయణ సాధారణ కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి డబ్బుల కోసం రాజకీయాల్లోకి రాలేదు. పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలని ప్రజా సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చారు. వేమిరెడ్డికి, విజయసాయిరెడ్డికి ఏమైనా పోలికా? నెల్లూరును దోచుకోవడానికే విజయసాయిరెడ్డి వచ్చారు.

జగన్ అరాచకాలకు రాష్ట్రం నాశనమైతుందని తిరుగుబాటు చేసిన వ్యక్తి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. వెంటబడి వేధించినా, కేసులు పెట్టినా శ్రీధర్ రెడ్డి, నారాయణ రెడ్డి పోరాడారు.

### నెల్లూరు-తిరుపతి-చెన్నైని ట్రైసిటీగా అభివృద్ధి చేస్తాం

నెల్లూరు-తిరుపతి-చెన్నైని ట్రైసిటీగా అభివృద్ధి చేస్తాం. ఈ ప్రాంతాన్ని హార్ట్ వేర్, ఎలక్ట్రానిక్ హబ్ గా తీర్చిదిద్దుతాం. టిడ్కో ఇళ్లకు వైకాపా రంగులు వేసుకున్నారు. కూటమి వచ్చాక 48 వేల ఇళ్లు అర్హులకు అందజేస్తాం. నెల్లూరులో ఇంటి జాగా లేని ప్రజలకు స్థలం ఇచ్చి ఇళ్లు కట్టిస్తాం. నారాయణ మంత్రిగా ఉన్నపుడు నెల్లూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి రూ. 525 కోట్లు ఖర్చు చేశారు.

రూ. 735 కోట్లతో సీసీ రోడ్లు వేశాం. రొట్టెల పండుగను రాష్ట్ర పండుగగా జరిపారు. కాపుభవన్, బీసీ భవన్ , అంబేద్కర్, బాబు జగజ్జీనవ్ భవనాలు, ఘోశా ఆస్పత్రి, మైనార్టీ బాలికల కళాశాల, చేపల మార్కెట్, మటన్ మార్కెట్ నిర్మించారు.

మున్సిపల్ పాఠశాలను అభివృద్ధి చేశారు. 7 అన్న క్యాంటీన్లుతో పేదల ఆకలి తీర్చారు. నెల్లూరు జిలా అభివృద్ధికి రూ 5,200 కోట్లు ఖర్చు చేసిన వ్యక్తి నారాయణ. వైసీపీ పాలనలో ఒక్క రూపాయి ఖర్చు చేశారా? నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా శ్రీధర్ రెడ్డిని, నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా నారాయణను భారీ మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు నాయుడు ప్రజలను కోరారు.

# గంజాయి మాఫియాపై వంద రోజుల్లో ఉక్కుపాదం

(మొదటిపేజీ తరువాయి..)

అభ్యర్థించాలి. జగన్ మాత్రం వార్నింగ్ ఇస్తున్నట్లు చూపుడు వేలు చూపిస్తూ సిద్ధం.. సిద్ధం అంటూ పెద్ద పెద్ద పోస్టర్లు రాష్ట్రవ్యాప్తంగా వేయించాడు. ఆ పోస్టర్లలో జగన్ హావభావాలు చూస్తే వైసీపీకి ఓటు వేయకపోతే చంపేస్తాం, నీ భూములు కబ్జా చేస్తాం. సంక్షేమ పథకాలు తొలగిస్తామని హెచ్చరించినట్లు ఉంద'ని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. చూపుడు వేలు చూపిస్తూ జగన్ మనకు వార్నింగ్ ఇస్తే... మనం కూడా ఓటు అనే ఆయుధంతో ఆయన అవినీతి కోటలు బద్ధలు కొడదామని అన్నారు. శుక్రవారం కైకలూరులో నిర్వహించిన వారాహి విజయభేరి బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ ప్రసంగిం చారు. కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి కామినేని శ్రీనివాస్, ఏలూరు లోక్ సభ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ లను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "దేశంలోనే అతిపెద్ద మంచినీటి సరస్సు కొల్లేరు అని చిన్నప్పుడు మనం పాఠాల్లో చదువుకున్నాం. అంతటి విశిష్టమైన కొల్లేరు సరస్సు నేడు కాలుష్య కాసారంగా మారిపోయింది. ఒకప్పుడు విదేశీ పక్షులకు విడిదిగా ఉండే ఈ ప్రాంతం ఇప్పుడు నిర్జీవంగా మారిపోయింది. సగటు మనిషి కోరుకునేది సొంత ఇళ్లు, మంచి ఆరోగ్యం, కలుషితం కాని నీరు. ఇవేవి లేనప్పుడు ఉపయోగం ఉండదు. ఈ రోజు మన భూగర్భజలాలు చాలా వరకు కలుషితం అయిపోయాయి. తాగటానికి పనికి రాకుండా పోయాయి. మనం ఎంత సంపాదించి ఏం లాభం.

### ఎమ్మెల్యేకీ, ఆయన కొడుక్కి ఎందుకు భయపడాలి..?

స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు నియంత పాలన సాగిస్తున్నాడు. సహజ వనరులైన ఇసుక, మట్టి కొల్లగొడుతున్నాడు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యే కొడుకు రైతులను బెదిరించి దాదాపు 50 ఎకరాలు కబ్జా చేశాడు. ఎమ్మెల్యే, ఆయన కొడుకు అంటే ఎందుకంత భయపడుతున్నారు? వాళ్లు ఏమైనా పై నుంచి దిగొచ్చారా..? కైకలూరు ఏమైనా వాళ్ల సొంతమా..? సమాజం భయం గుప్పెట్లో ఉండిపోయింది. నేను వస్తే ఎండను సైతం లెక్క చేయకుండా ఇంత మంది యువత రోడ్లు మీదకు వచ్చారు. అలాగే నేను లేనప్పుడు కూడా అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలి. నేను కైకలూరు నుంచి ఒకటే చెబుతున్నాను... ఏ ఎమ్మెల్యే అయినా ప్రజలను ఇబ్బంది పెడితే వారి అవినీతి కోటలు బద్ధలు కొడతాం.

### జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలు

ఒక్క ఛాన్స్ ... ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ... రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడు. రాష్ట్ర అభివృద్ధికి ఎంతో ముఖ్యమైన రోడ్లను నిర్లక్ష్యం చేశాడు. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్మెంట్ చేయలేదు. ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీ ఇస్తామని హామీ ఇచ్చి జోన్ల విధానం తీసుకొచ్చాడు. మత్స్యకారులకు జీవనోపాధిని దెబ్బదీశాడు. ఇసుక, మద్యంపై వేలకోట్లు దోచుకున్నాడు. ప్రభుత్వ కార్యాలయాలకు రంగులు వేయడానికి, తిరిగి తొలగించడానికి రూ.2,300 కోట్లు ఈ ప్రభుత్వం ఖర్చు చేసింది. ప్రకటనలకు మరో రూ. 400 కోట్లు, వాలంటీర్లు ద్వారా సాక్షి పేపర్ కొనుగోలు చేయడానికి రూ. 200 కోట్లు ఖర్చు చేయడం తప్ప... జగన్ ప్రజలకు చేసిన మంచి ఏమీ లేదు. ఆయన పచ్చి అబద్ధాల కోరు. వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పాడు. మాట తప్పాడు. మద్యపానాన్ని నిషేధించాకే ఓట్లు అడుగుతాను అన్నాడు... ఇప్పుడు రాష్ట్రంలో మద్యం ఏరులై పారిస్తున్నాడు. మాట మీద నిలబడని ఇలాంటి వ్యక్తికి ఓట్లు అగితే అర్హత కూడా లేదు.

### యువతను మాదక ద్రవ్యాల మత్తులో ఉంచుతున్నారు

నాడు- నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చేశాం అని గొప్పలు చెప్పుకునే జగన్ ... 7,300 ఎయిడెడ్ పాఠశాలు, కళాశాలను మూసేశాడు. ఈ ఐదేళ్ల కాలంలో 5 ఏళ్ల నుంచి 18 ఏళ్లలోపు ఉన్న విద్యార్థులు దాదాపు 62 నుంచి 68 వేల మంది చనిపోయారు. 30 వేల మంది ఆడబిడ్డలు



అదృశ్యమైపోయారు. 25 వేల కిలోల మత్తు పదార్థాలు విశాఖ తీరంలో దొరికాయి. రాష్ట్రంలో 23 లక్షల మంది యువత గంజాయికి బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కూటమి అధికారంలోకి రాగానే వంద రోజుల్లో గంజాయి అమ్మకాలపై ఉక్కుపాదం మోపుతాం. వైసీపీ నాయకులు వారి జేబులో డబ్బులు తీసి మనకి సంక్షేమ పథకాలు ఇస్తున్నట్లు బిల్డప్ ఇస్తున్నారు. మనందరి కష్టార్జితంతో కట్టిన పన్నుల ద్వారా వారు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. మన డబ్బుకు ముఖ్యమంత్రి అనేవాడు ధర్మకర్త మాత్రమే. మన డబ్బులు ఇష్టానుసారం మిథున్ రెడ్డి, పెద్దిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డికి దోచిపెడతాం అంటే కుదరదు.

కైకలూరు టికెట్ భారతీయ జనతా పార్టీకి కేటాయించ డానికి బలమైన కారణం ఉంది. బీజేపీ నుంచి కామినేని శ్రీనివాస్ ఇక్కడ నుంచి పోటీ చేస్తున్నారు. ఆయన మృదుస్వభావి, ఇచ్చిన మాటకు కట్టుబడే మనిషి. 2014లో ఆయన ఆరోగ్య శాఖ మంత్రిగా రాష్ట్రానికి సేవలందిస్తున్నాడు... ఉద్ధానం సమస్యను తీసుకెళ్లాను. చంద్రబాబు నాయుడు గారికి,



నాకు వారధిలా పని చేస్తూ సమస్య పరిష్కారానికి ఆయన కృషి చేశారు. కొల్లేరు కాంటూరు సమస్యను గుర్తు పెట్టుకొనే ఈ ప్రాంతం నుంచి బీజేపీకి సీటు కేటాయించాం. ఆయన ను గెలిపించుకుంటే కాంటూరు సమస్యను తప్పక పరిష్కరిస్తారు. ముఖ్యంగా జనసైనికులు, వీరమహిళలు, జనసేన మద్దతుదారులకు చెబుతున్నాను... కూటమిని ఓడించడానికి జగన్ అనేక కుతంత్రాలు పన్నుతున్నాడు ఇక్కడ స్వతంత్ర అభ్యర్థికి గాజు గ్లాస్ గుర్తు కేటాయించారు. కైకలూరులో మన కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ ఆయన కమలం గుర్తుపై పోటీ చేస్తున్నారు. అలాగే ఏలూరు ఎంపీ అభ్యర్థిగా పుట్టా మహేష్ యాదవ్ కూటమి అభ్యర్థిగా సైకిల్ గుర్తుపై పోటీ చేస్తున్నారు. వారిని అఖండ మెజార్టీతో గెలిపించే బాధ్యత మనం తీసుకుందాం.

### కైకలూరును మున్సిపాలిటీగా మారుస్తాం

కైకలూరు దినదినాభివృద్ధి చెందుతున్నా ఇప్పటికీ గ్రామ పంచాయతీగానే మిగిలిపోయింది. వైసీపీ పెద్దలు కైకలూరును మున్సిపాలిటీగా చేస్తామని చెప్పారు. ఇప్పటికీ కైకలూరు పంచాయతీ స్థాయిలోనే ఉండిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కైకలూరుని మున్సిపాలిటీగా మారుస్తాం. కైకలూరు, అవనిగడ్డ, మచిలీపట్నం, పెడన నియోజకవర్గాలను చతుర్ముఖ నగరాలుగా తీర్చిదిద్దుతాం. కలిదిండి మండలంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం రైతుబజార్లు నిర్మిస్తాం. ముదినేపల్లి మండలంలో ధాన్యం నిల్వ చేసుకునే గోదాములు నిర్మిస్తాం. డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తాం. కైకలూరు మండలంలో ఈఎస్ఐ ఆస్పత్రిని తీసుకొస్తాం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేస్తాం. కైకలూరు- ఏలూరు రూరల్ ప్రాంతాలను కలిపే విధానం బ్రిడ్జ్ నిర్మిస్తాం. కొల్లేరు సమస్యలు పరిష్కరిస్తాం. పెద్దిరెడ్డి అటవీ శాఖ మంత్రిగా ఉన్నారు. ఆయన ఏనాడైనా కొల్లేరు వైపు చూశారా..? ఒడిశాలో మాదిరి పక్షుల సంరక్షణ కేంద్రం నిర్మించాలని మాట్లాడారా..? ఈ ప్రాంతాన్ని పర్యటక రంగంగా అభివృద్ధి చేస్తే స్థానికంగా ఉన్న వందలాది మంది యువతకు ఉపాధి కల్పించవచ్చనే ఆలోచన చేశారా..? ఆయనకు ఎంతసేపు ఎర్రచందనం నుంచి వచ్చే డబ్బులు గురించే తప్ప మన కొల్లేరు గురించి ఆలోచించే సమయం ఎక్కడిది..?

### జర్నలిస్టులకు భద్రత కల్పిస్తాం

ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులు అందరికీ నా శుభాకాంక్షలు. ప్రజాస్వామ్యానికి మూల స్తంభాలలో మీడియా కూడా ఒకటి. అలాంటి మీడియాను వైసీపీ ప్రభుత్వం భయపెట్టి తన గుప్పెట్లో పెట్టుకోవాలని చూసింది. ఈ ఐదేళ్లలో 112 మంది జర్నలిస్టులపై దాడులు చేసింది. 430 మందిపై కేసులు పెట్టింది. పత్రికలు, ఛానల్స్ ను భయపెట్టడానికి జీవో నెంబర్ 1 ను తీసుకొచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 21 వేల మంది జర్నలిస్టులు ఉంటే కేవలం 9 వేల మందికి మాత్రమే అక్రిడేషన్లు ఇచ్చింది. కూటమి ప్రభుత్వం వచ్చాక జర్నలిస్టులకు న్యాయం చేస్తాం. మీకు భద్రత కల్పిస్తాం. అర్హత కలిగిన అందరికీ అక్రిడేషన్లు అందిస్తాం.

### రైతాంగం వ్యతిరేకిస్తే ప్రధాన మంత్రే వెనక్కి తగ్గారు

మన భూములు దోచుకోవడానికి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరిట జగన్ ప్రమాదకరమైన యాక్ట్ తీసుకొచ్చాడు. దానిని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనే కంటే ... జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ అని పిలవాలి. ఇప్పటికే మన పాస్ పుస్తకాలు, సరిహద్దు రాళ్లపై జగన్ తన బొమ్మను వేసుకున్నాడు. రేపు వైసీపీకి ఓటు వేస్తే మన ఆస్తులు గాల్లో దీపమే. ఆధార్ కార్డు తీసుకురావడానికి దాదాపు దశాబ్ధ కాలంపాటు చర్చించి తీసుకొచ్చారు. భూములు దోచేసే ఈ చట్టం గురించి మన అసెంబ్లీలో ఒక్కసారి అంటే ఒక్కసారి కూడా చర్చ జరగలేదు. టీడీపీ నాయకులు ఎక్కడ దీనిపై అసెంబ్లీలో ప్రశ్నిస్తారని ఇంట్లో వాళ్లను వ్యక్తిగతంగా దూషించి అసెంబ్లీ నుంచి వెళ్లిపోయేలా చేశారు. రైతు చట్టం తీసుకొచ్చినప్పుడు కొంతమంది రైతాంగం వ్యతిరేకించారు. చట్టానికి వ్యతిరేకంగా నిరసనలు, ఆందోళనలు చేపట్టడంతో ప్రధాన మంత్రి కూడా వెనక్కి తగ్గాల్సి వచ్చింది. వైసీపీ నాయకులు మాట్లాడితే ఈ యాక్ట్ కేంద్రం చేసిందని చెబుతున్నారు. కేంద్రం పరిశీలించమని ముసాయిదాను మాత్రమే పంపిస్తుంది. చట్టం అమలు చేయమని చెప్పదు. రాష్ట్ర ప్రభుత్వాలే దానిపై అసెంబ్లీలో చర్చించి కష్ట నష్టాలు కేంద్రానికి తెలియజేయాలి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రకారం మన ఆస్తిలో ఏదైనా సమస్య వస్తే... అది మనది అని నిరూపించుకోవడానికి పోలీస్ స్టేషన్, కోర్టులకు వెళ్లడానికి వీలుండదు. స్థానిక రెవెన్యూ అధికారే పరిష్కరిస్తాడంటా... లేదంటే హైకోర్టులోనే తేల్చుకోవాలని చెబుతున్నారు. ఎకరా, రెండు ఎకరాలు ఉన్న సామాన్యుడు హైకోర్టులు చుట్టూ తిరగలడా..? అందుకే ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయండి" అన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 04, మే 2024

# నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం

- కావాలనే కోతలంటూ బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం
- ప్రజలు తిరస్కరించినా వారికి బుద్ధి రాలేదు
- గత ఏడాదితో పోలిస్తే మెరుగైన సేవలు
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క

**హైదరాబాద్, మహానాడు:**

రాష్ట్రంలో కరెంట్ కోతలు లేనే లేవని, పీక్ డిమాండ్‌లో కూడా నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేస్తున్నా మని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. బీఆర్ఎస్ నేతలు రాజకీయ పబ్బం గడుపుకోవడానికి అసత్య ప్రచారం చేయడాన్ని తప్పుబట్టారు. కాంగ్రెస్ వస్తే కరెంటు పోతదని అసెంబ్లీ ఎన్నికల ముందు చేసిన దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టి బుద్ధి చెప్పారని అయినా వారికి ఇంకా బుద్ధి రాలేదన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం బీఆర్ఎస్ నాయకులు ఎక్కడ పడితే అక్కడ అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత ఏడాది డిసెంబర్ నుంచి ఇప్పటివరకు ఐదు నెలల్లో చేసిన విద్యుత్తు సరఫరా, గత ప్రభుత్వం ఇచ్చిన దానికంటే ఎక్కువేనని వివరించారు. 2022 డిసెంబర్ నుంచి 2023 ఏప్రిల్ వరకు మొత్తం 36,207 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా జరుగగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2023 డిసెంబరు నుంచి 2024 ఏప్రిల్ 30 వరకు 38,155 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేశామని వివరించారు. ఒకే రోజున గరిష్ఠంగా 15,497 మెగావాట్ల పీక్ డిమాండ్ విద్యుత్ సరఫరా చేసిన చరిత్ర తమ ప్రభుత్వానిదని వెల్లడిరచారు. వేసవిలో అధిక డిమాండ్‌తో ఒక్కోసారి ట్రిప్పు అవటం, సాంకేతిక అవాంతరాలు తలెత్తుతాయని, సిబ్బందితో అధిగమిస్తూ ప్రజలకు అసౌకర్యం లేకుం డా సత్వర సేవలు అందిస్తున్నామని తెలిపారు. గత ఏడాది సరిగ్గా ఇదే టైమ్‌లో అంటే ఏప్రిల్ 24 నుంచి ఏప్రిల్ 30 వరకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 1369 సార్లు 11 కేవీ లైన్ ట్రిప్పింగ్



అయ్యాయి. మొత్తం ఆ వారం రోజుల్లో 580 గంటలు విద్యుత్‌కు అంతరాయం వాటిల్లింది. ఇప్పుడు అదే గడిచిన వారంలో కేవలం 272 చోట్ల 11 కేవీ విద్యుత్ సరఫరా ట్రిప్పు అయింది. కేవలం 89 గంటలు మాత్రమే అంతరాయం వాటిల్లిం దని వివరించారు. గత ఏడాది అదే వారంలో లెక్కలు చూసుకుంటే అప్పుడు 301 ట్రాన్స్ ఫార్మర్లు ఫెయిల య్యాయి. ఇప్పుడు కేవలం 193 ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిలయ్యాయి. వాటిని కూడా వెంటనే మార్చి కొత్తవి బిగించి విద్యుత్తు పునరుద్ధరించాం. అప్పటితో పోలిస్తే ఇప్పుడు ప్రభుత్వం మెరుగైన విద్యుత్తును సరఫరా చేస్తుం దని ఇంతకంటే ఏం ఆధారం కావాలని నిలదీశారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఎక్కడ విద్యుత్ అంతరాయానికి సంబంధించిన ఫిర్యాదు వచ్చినా పరిష్కరించేందుకు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు.

# జగన్‌ను గద్దె దించేందుకు నిరుద్యోగులు సిద్ధం

- మంగళగిరిలో నిరుద్యోగ చైతన్య యాత్ర

**మంగళగిరి టౌన్, మే 3:**

ఐదేళ్ల పాటు ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైన జగన్‌ను గద్దె దించడానికి 40 లక్షల మంది నిరుద్యోగులు సిద్ధంగా ఉన్నారని నిరుద్యోగ జేఏసీ నాయకులు మండిపడ్డారు. నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో అనంతపురం నుంచి శ్రీకాకుళం వరకు 1800 కి.మీ మేర కొనసాగుతున్న నిరుద్యోగ చైతన్య యాత్ర శుక్రవారం మంగళగిరికి చేరుకుంది. నిరుద్యోగ జేఏసీ నాయకులు మంగళగిరి పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు చేసి నివాళులర్పించారు. రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీపై తొలి సంతకం మాజీ సీఎం చంద్రబాబునాయుడిని గెలిపించు



కుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ షేక్ సిద్ధిక్, నిరుద్యోగ చైతన్య యాత్ర కోఆర్డినేటర్లు అనిల్, గంగాధర్, భాను, రామశ్రీ, తవిటయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజకీయాల్లో తీన్మార్ మల్లన్న సంచలనం

- ప్రభుత్వానికి బాండ్ రూపంలో తన ఆస్తులు
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అందజేత
- పట్టభద్రుల ఎమ్మెల్సీకి నామినేషన్

**నల్గొండ, మహానాడు :**

దేశంలో నల్గొండ జిల్లాకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఇప్పుడు మరో సంచలన ఘట్టానికి వేదికగా నిలిచింది. ఇప్పటివరకు రాష్ట్ర, దేశ రాజకీయాల్లో ఏ రాజకీయ నాయకుడు తీసుకోని సంచలన నిర్ణయం నల్గొండ నడి బొడ్డున నవ నాయకుడు ప్రజా గొంతుక, తీన్మార్ మల్లన్న తీసుకున్నాడు. నాయకుడంటే ప్రజల కోసం బతికేవాడు, ప్రజల మీద బతికే వాడు కాదని నిరూపించారు. గతంలో చెప్పినట్టే తాను రాజకీయాల్లో అడుగు పెట్టేనాడు తన పేరు మీద, తన కుటుంబసభ్యుల పేరుతో ఉన్న అస్తి మొత్తం ప్రభుత్వానికి రాసి రాజకీయాల్లోకి వస్తానని ప్రకటించాడు. ఆ మాట నిలబెట్టుకుంటూ శుక్రవారం నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్లన్న నామినేషన్ వేసే సందర్భంలో తన, తన కుటుంబం పేరు మీద ఉన్న ఆస్తులు మొత్తం ప్రభుత్వానికి బాండ్ రూపంలో రాసిచ్చారు. నిజమైన ప్రజా నాయకుడుగా చరిత్రలో తనకం టూ ఓ పేజీని



రాసుకున్నాడు. ఇంత కాలం అనేక విమర్శలు వచ్చినా భరిస్తూ వచ్చిన మల్లన్న తాను మాటల నాయకుడిని కాదని చేతల నాయకుడిని అని చాటి చెప్పారు. దీంతో వేదిక మీదున్న పెద్దలంతా ఒక్కసారిగా అవాక్కయ్యారు. నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మల్లన్న అభిమానులు మల్లన్న నిర్ణయంతో హర్షధ్వానాలు చేశారు. కాగా ఆస్తుల బాండ్‌ను రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అందజేశారు.

# మైలవరం టీడీపీ అభ్యర్థి వసంత ప్రచారం

**మైలవరం, మహానాడు:**

మైలవరం టీడీపీ అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ శుక్రవారం మైలవరం మండలం మర్సుమల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి కొత్తపల్లి జవహర్, మైలవరం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) పాల్గొన్నారు. అనంతరం కూటమి కార్యాలయాన్ని ప్రారంభిం చారు. బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వృద్ధుల క్షోభ మీకు తగలక మానదు

- డబ్బులు అకౌంట్లో వేస్తే వృద్ధులు తీసుకోగలుగుతారా?
- పెన్షన్ల కోసం బ్యాంకులు చుట్టూ తిప్పి అవస్తలు పెట్టారు
- సీఎస్ జవహర్ రెడ్డిని హెచ్చరిస్తున్నా..
- ప్రజలు ఏడిస్తే సైకో ముఖ్యమంత్రికి ఆనందంగా ఉంటోంది
- జగన్ రెడ్డికి ఫోటోల పిచ్చి పరాకాష్టకు చేరింది
- ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు చేస్తాం, మీ భూములు కాపాడతాం
- మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తాం
- వెలిగొండను పూర్తి చేసి, పొదిలికి నీరు అందిస్తాం
- ఎర్రచందనం స్మగ్లర్ చెవిరెడ్డిని ఓడించండి
- ఎమ్మెల్యేగా నారాయణరెడ్డిని, ఎంపీగా మాగుంటను గెలిపించండి
- పొదిలి ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు



**మార్కాపురం/పొదిలి:**

రానున్న ఎన్నికల్లో టీడీపీని అఖండ మెజార్టీతో గెలిపించేందుకు, చరిత్రను తిరగరాసేందుకు, సైకో నుండి రాష్ట్రాన్ని కాపాడేందుకు మార్కాపురం ప్రజలంతా సిద్ధమా? జగన్ రెడ్డి పాలనలో రాజకీయాలు చౌకబారుగా తయారయ్యాయి. మొన్నటి వరకు గిద్దలూరులో ఓ ఎమ్మెల్యే అప్రతిష్టపాలవ్వడంతో అక్కడి ప్రజలు ఛీ కొట్టారు...మార్కాపురంలో ప్రస్తుత ఎమ్మెల్యేను ఇక్కడి ప్రజలు ఛీ కొట్టారు...దీంతో ఇక్కడి ఎమ్మెల్యేని తీసుకెళ్లి గిద్దలూరులో జగన్ రెడ్డి పడేశాడు. ఇక్కడి చెత్త...గిద్దలూరులో బంగారం అవుతుందా? రాష్ట్ర ప్రజలను జగన్ రెడ్డి కుండ మార్పిడి చేసి మోసం చేస్తున్నాడు.

**భాస్కర్ రెడ్డి ఎర్రచందనం స్మగ్లర్:**

ఈ ప్రాంతానికి తిరుపతి నుండి ఎర్రచందనం స్మగ్లర్ ను జగన్ రెడ్డి ఎంపీ అభ్యర్థిగా తీసుకొచ్చాడు. ఎర్రచందనం స్మగ్లర్ భాస్కర్ రెడ్డి....ఇలాంటి వ్యక్తి ఇక్కడ గెలిస్తే మీ పరిస్థితి ఏమవుతుందో అర్థం చేసుకోవాలి. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఓ సైకో... అహంకారి..విధ్వంసకారుడు...మంచి చేయడం తెలియని వ్యక్తి...అన్నీ నాశనం చేయడం మాత్రమే తెలుసు. జగన్ రెడ్డి దోపిడీ చేయడంలో దిట్ట..ఇసుక, మద్యం, మైనింగ్ మాఫియాలో జగన్ అండ్ కో సిద్ధహస్తులు. రాష్ట్ర ప్రజలను వేధిస్తే సీఎం కు నవ్వు వస్తోంది...మనం కష్టపడితే జగన్ రెడ్డికి ఆనందంగా ఉంటోంది. ఉద్యోగస్తులపై 1,500కేసులు పెట్టి వేధించిన వ్యక్తి సైకో ముఖ్యమంత్రి.

**పెన్షనర్ల ఉసురు చీఫ్ సెక్రటరీకి తప్పక తగులుతుంది:-**

పెన్షన్లు ఇవ్వడం జగన్ రెడ్డి కష్టంగా మారింది. పెన్షన్లు ప్రారంభించిన పార్టీ టీడీపీ. రూ.200పెన్షన్ ను రూ.2వేలకు పెంచిన పార్టీ టీడీపీ. రూ.2వేల నుండి రూ.3వేలకు పెంచడం జగన్ రెడ్డికి కష్టతరంగా మారింది. రానున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పెన్షన్ రూ.4వేలకు పెంచి ఇస్తాం. తెలుగుదేశంపార్టీ పేదల పక్షాన నిలబడే పార్టీ. గత నెలలో 1.50లక్షల సచివాలయ ఉద్యోగులు ఇంటి వద్దే పెన్షన్ ఇచ్చే వెసులుబాటు ఉన్నా...సైకో జగన్ పెన్షన్ తీసుకునే పేదవారిని, వృద్ధులను రోడ్డు మీదకు తెచ్చి పొట్టనపెట్టుకున్నాడు.

ఈనెలలో అయినా పెన్షన్లను ఇంటి వద్దకు వెళ్లి అందించాలని ప్రభుత్వాన్ని కోరితే ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి కుదరదు అన్ని ఎన్నికల అధికారికి లేఖ రాశాడు. ఈనెలలో పెన్షన్లను బ్యాంకు ఖాతాల్లో వేసి వృద్ధులను బ్యాంకుల చుట్టూ తిప్పి వేధిస్తున్నారు. అకౌంట్లో డబ్బులు వేస్తే వృద్ధులు తీసుకోగలరా? పెన్షన్ల కోసం వృద్ధులను బ్యాంకులు చుట్టూ తిప్పి వేధిస్తున్నారు. పెన్షనర్లకు పెద్ద కొడుకుగా ఉంటా...ప్రతి నెల 1వ తారీఖునే ఇంటి వద్దే పెన్షన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటాను. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి పేదవారి ఉసురు తగులుతుందని గుర్తించాలి.

**వెలిగొండ పూర్తిచేసి మార్కాపురం, పొదిలి ప్రాంతాలను ఆదుకుంటాం:**

మార్కాపురం నియోజకవర్గంలో సాగునీరు లేదు, త్రాగునీరు లేదు, బోరు పడే పరిస్థితి లేదు, ఉపాధి పనులు లేక వలసలు వెళ్లాల్సిన పరిస్థితులు. ఈ ప్రాంతంలోని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ప్రత్యేకంగా ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ప్రాంతంలో వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేసి నీరు ఇవ్వాలని గతంలో మీరు నన్ను అడిగితే ఆ పనులు పరుగులు పెట్టించాను. మెయిన్ ఛానల్ పనులు 80శాతం పూర్తిచేశాను. రెండో ఛానల్ 60శాతం పూర్తి చేశాను. నేను అధికారంలో ఉండి ఉంటే 2020నాటికి వెలిగొండను పూర్తిచేసి నీళ్లను మీకు అందించేవాడిని.

ఈ మధ్యే ముఖ్యమంత్రి ప్రాజెక్టుకు రిబ్బన్ కత్తిరించాడు...కానీ నీళ్లు లేని పరిస్థితులు. జగన్ రెడ్డి డ్రామాల రాయుడు...ఈ డ్రామాలు మాకు వద్దు...నీళ్లు ఇవ్వండని ముఖ్యమంత్రిని ప్రజలు నిలదీయాలని కోరుతున్నాను. నేను ముఖ్యమంత్రి అయ్యాక వెలిగొండను పూర్తిచేస్తాను...పొదిలికి కూడా నీరు అందిస్తానని హామీ ఇస్తున్నాను. పొదిలి మండలాన్ని కూడా వెలిగొండ ఆయకట్టులో చేరుస్తాను. దొనకొండ అందుబాటులో ఉంది...అక్కడ పరిశ్రమలు వచ్చే పరిస్థితి ఉంది. రామాయపట్నం పోర్టు వస్తే చాలా ఆదాయం వస్తుంది.

కానీ జగన్ పాలనలో ఇవేమీ చేయలేదు. నేను ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఇండోనేషియాకు చెందిన ఏషియా పల్ప్ అండ్ పేపర్ పరిశ్రమ రూ.25వేల కోట్ల పెట్టుబడితో వస్తే...దాన్ని జగన్ రెడ్డి తరిమేశాడు. ఈ జిల్లాకు న్యాయం జరగాలంటే...పొదిలికి న్యాయం జరగాలంటే...అది టీడీపీతోనే సాధ్యం.

**జగన్ రెడ్డికి ఫోటోలు పిచ్చి పరాకాష్టకు**

రాష్ట్ర ప్రజలకు చెందిన భూములన్నీ జగన్మోహన్ రెడ్డివే అనే విధంగా పట్టాదారు పాస్ పుస్తకాలపై తన ఫోటోలు వేసుకున్నాడు. దీని పేరు జగనన్న భూహక్కు పత్రం. ఈ భూమి మీ పితరులు మీకు ఇస్తే...జగన్ మీకు హక్కులు ఇవ్వడం ఏంటి? పాస్ పుస్తకం మీద తన ఫోటో వేసుకోవడం ఏంటి? జగన్ రెడ్డి ఫోటోలు పిచ్చి పరాకాష్టకు చేరింది. భూముల్లోని సరిహద్దు రాళ్లపై కూడా జగన్ రెడ్డి తన ఫోటోలు వేసుకున్నాడు. జగన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితే మీ భూములకు చెందిన ఒరిజినల్ పత్రాలు ఉండవు, పట్టాదారు పాస్ పుస్తకం ఉండదు, అడంగల్ ఉండదు, అన్నీ ఆన్‌లైన్ అని చెప్పి మీ ఆస్తులను జగన్‌రెడ్డి తాకట్టు పెట్టేస్తాడు. అవసరమైతే అమ్మేస్తాడు.

అడిగేందుకు కోర్టులకు కూడా వెళ్లే పరిస్థితిని జగన్ రెడ్డి లాగేసుకున్నాడు. పేదవాళ్ల భూములు లాక్కునే ల్యాండ్ టైటిలింగ్ చట్టం రైతుల మెడకు ఉరితాడుతో సమానం..దీన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలి. వైసీపీ ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాను...ఈ చట్టాన్ని రద్దు చేయకపోతే జగన్ రెడ్డిని, వైసీపీని బంగాళాఖాతంలో కలిపేయాలి..దీనికి మార్కాపురం ప్రజలంతా సిద్ధంగా ఉండాలి. నేను ముఖ్యమంత్రి అయ్యాక పెట్టే రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు మీద పెడతాను.

**సూపర్ సిక్స్ పథకాలతో అభివృద్ధి, సంక్షేమం:**

నేను ఇటీవల మన మ్యానిఫెస్టోను ప్రకటించాను. బాబు సూపర్ సిక్స్ అనే పేరుతో పథకాలు తెచ్చాను. ప్రజాగళం పేరుతో నేను మీ ముందుకు వచ్చాను...నాతోపాటు జనసేనాని పవన్ కళ్యాణ్ కూడా వచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ లు కలిసి డబుల్ ఇంజిన్ సర్కార్ స్థాపనకు పాటుపడుతున్నాం. రాష్ట్రం, కేంద్రం కలిసి ఏపీని అభివృద్ధి చేస్తాం. కేంద్రం ప్రణాళికలు, రాష్ట్ర ప్రణాళికలు కలిపి అమలు చేస్తే రాష్ట్ర ప్రజలందరికీ మేలు కలుగుతుంది.



**రాష్ట్ర మహిళలకు 4 ప్రత్యేక కార్యక్రమాలు ప్రకటించాం.**

ప్రతి మహిళకు నెలకు రూ.1,500, సంవత్సరానికి రూ.18వేలు, ఐదేళ్లలో 90వేలు అందిస్తాం. తల్లికి వందనం పేరుతో చదివే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15వేలు అందిస్తాం...మీ పిల్లలందరినీ చదివించే బాధ్యత మాది...ఈ పథకంలో కటింగులు, ఫిటింగులు ఏమీ లేవు. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు అందిస్తాం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం. కేంద్ర ప్రభుత్వం నారీ శక్తి పేరుతో 3కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా తీర్చి దిద్దాలని భావిస్తోంది.. రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాలకు రూ.10లక్షలు వడ్డీలేని రుణాలు ఇచ్చేందుకు మేము సిద్ధంగా ఉన్నాం.

జాబు రావాలంటే...బాబు రావాలి...అందుకే నేను ముఖ్యమంత్రి అయ్యాక తొలి సంతకం మెగా డీఎస్సీపైనే సంతకం చేస్తాను. రాష్ట్ర యువతకు 5ఏళ్లలో 20లక్షల ఉద్యోగాలు అందిస్తాం...ఏడాదికి 4లక్షల ఉద్యోగాలు అందిస్తాం. నిరుద్యోగులకు ప్రతినెల రూ.3వేలు భృతి అందిస్తాం. యువత భవిష్యత్తు మార్చే బాధ్యత నాది. చంద్రన్న బీమా ను నేను ముఖ్యమంత్రి అయ్యాక పునరుద్ధరిస్తాం...సహజ మరణానికి రూ.5లక్షలు, ప్రమాదంలో మరణిస్తే రూ.10లక్షలు అందిస్తాం. ఆరోగ్య బీమా ద్వారా ప్రతి కుటుంబానికి రూ.20లక్షలు వరకు ఉచిత వైద్యం అందించే ఏర్పాటు చేస్తాం.

**ముస్లిములు, ఎస్సీ, బీసీలను ఆదుకుంటాం:**

ముస్లిం మైనారిటీలకు 50ఏళ్లకే పెన్షన్లు అందిస్తాం. ఖబరస్తాన్, ఈద్గాలకు స్థలాలు కేటాయిస్తాం, ప్రభుత్వ ఉద్యోగాల్లో 4శాతం రిజర్వేషన్ అమలు చేస్తాం, హజ్ యాత్రకు లక్ష రూపాయలు ఆర్థికసాయం చేస్తాం, రూ.5లక్షల వడ్డీలేని రుణాలు ఇప్పించే ఏర్పాట్లు చేస్తాం. ఎస్సీ, బీసీలకు న్యాయం చేస్తాం. బీసీలకు బీసీ డిక్లరేషన్ ప్రకటించాం. ఎస్సీలకు జిల్లాల వారీగా రిజర్వేషన్ క్యాటగిరీలు అమలు చేస్తాం...మాదిగలకు న్యాయం చేస్తాం. మార్కాపురం నియోజకవర్గంలో నారాయణ రెడ్డిని ఎమ్మెల్యేగా, మాగుంట శ్రీనివాసులు రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరుతున్నాను.

**మార్కాపురం కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేస్తాం:**

మన ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక మార్కాపురం కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేస్తాం. పొదిలి మండలానికి తాగు, సాగు నీరు అందించే బాధ్యత నేను తీసుకుంటాను. పొదిలి పట్టణంలో ఉన్న పెద్ద చెరువును సాగర్ జలాలతో నింపి, ఇంటింటికీ కుళాయి ద్వారా నీరు అందిస్తాం. పొదిలికి రింగ్ రోడ్డు అందించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తాం, డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తాం.

బెల్లం వ్యాపారులపై వేధింపులు అరికడతాం. పొదిలి పట్టణం 10 వార్డులో షేక్ ఖాసిం అనే వ్యక్తి పిడుగు పడి చని పోయి మూడేళ్లయినా ప్రభుత్వం ఎలాంటి సాయం అందించ లేదు.

మేము అధికారంలోకి వచ్చాక ఆ కుటుంబాన్ని ఆదు కుంటాం. టీడీపీ, జనసేన, బీజేపీ, ఎమ్మార్పీఎస్ నాయకులంతా కలిసి మే 13న రాష్ట్ర ప్రజల భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలను విజయవంతం చేయాలి.

రాష్ట్ర ప్రజలను కాపాడుకునే బాధ్యత నాది...జగన్ రెడ్డిపై ప్రజలకు ఉన్న ఆవేశాన్ని ఓటుగా మార్చుకోవాలి...పోలింగ్ బూత్ లు దద్దరిల్లిపోవాలి...సైకిల్ స్పీడు పెంచండి...అడ్డొచ్చిన వాళ్లను తొక్కుకుంటూ ముందుకు వెళ్లిపోవాలి. వచ్చే ఎన్నికల్లో మన గెలుపు అన్ స్టాపబుల్.

జనం గుండె చప్పుడు
మహానాడు
8
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 04, మే 2024

# మడకశిర కూటమి అభ్యర్థి ఎం.ఎస్.రాజు ప్రచారం



**మడకశిర, మహానాడు:**
ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మడకశిర మండలం గంగువాయి పాళ్యం, గోవిందపురం పంచాయ తీలలో టీడీపీ అభ్యర్థి ఎం.ఎస్.రాజు, మడకశిర ఇన్‌చార్జ్ తిప్పేస్వామి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కూటమి మేనిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రధాని నరేంద్రమోదీ పర్యటన

- 6,8 తేదీల్లో భారీ బహిరంగ సభలు

**విజయవాడ, మహానాడు:**
రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో శుక్రవారం కూటమి నాయకులు, బీజేపీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్, టీడీపీ మాజీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు, జనసేన నేత గౌతమ్, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ప్రధాని మోదీ పర్యటన వివరాలను వెల్లడిరచారు. మే 6న రాజమండ్రి పార్లమెంటు పరిధిలోని వేమవరం దగ్గర బహిరంగ సభ, అనకాపల్లి పార్లమెంటు పరిధిలోని కసిమికోట మండలం ఊగినపాలెంలో బహిరంగ సభ, 8న రాజంపేట పార్లమెంటు పరిధిలోని కలికిరిలో బహిరంగ సభల్లో ప్రధాని మోదీ పాల్గొంటారని తెలిపారు. కూటమి పార్లమెంట్ అభ్యర్థులు పురందేశ్వరి, సిఎం రమేష్, కిరణ్‌కుమార్‌రెడ్డి విజయాన్ని కోరుతూ ప్రసంగిస్తారని




వివరించారు. 8వ తేదీ సాయంత్రం విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు రోడ్ షోలో పాల్గొంటారని వివరించారు. ఈ కార్యక్రమాల్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పాల్గొంటారని వివరించారు.

# దళితులపై జగన్ కపటి ప్రేమ

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు

**మంగళగిరి:**
మాదిగల గెలుపే చంద్రబాబు గెలుపని, మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్‌ను భారీ మోజార్టీతో గెలించుకోవాల్సిన బాధ్యత మాదిగలపై ఉందని మాదిగ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ అన్నారు. శుక్రవారం సాయంత్రం మం గళగిరి అమరావతి ప్రెస్ క్లబ్‌లో మాదిగ సంఘాల జేఏసీ నేతల విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత ద్రోహి జగన్ ఓటమే లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో నవ్య మాదిగ చర్మకార సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేజేండ్ల సుబ్బారావు, బేడ



బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షుడు వనం నాగేశ్వరరావు, ఎస్సీ కమిషన్ మాజీ అధ్యక్షుడు కట్టెపోగు బసవయ్య, ఎపి ఎంఆర్పీఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చేట్టేం సుజనరావు, ఎస్సీ ఎస్టీ హాక్కుల పరిరక్షణ మండలి గుంటూరు జిల్లా కార్యదర్శి పులి ప్రభుదాసు పాల్గొన్నారు.

# ఇద్దరు డీఎస్పీలను ఎన్నికల విధుల నుంచి తొలగించాలి

- ఎన్నికల అధికారులు నియమావళిని అనుసరించడం లేదు
- రెండు ఐడీ ప్రూఫ్‌లు తీసుకురావాలంటున్నారు
- పనిచేసే చోటే పోస్టల్ బ్యాలెట్‌పై ఆర్వోల తీరు సరిగా లేదు
- వ్యవస్థలను మేనేజ్ చేయాలని జగన్ రెడ్డి చూస్తున్నారు
- టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య

**అమరావతి, మహానాడు**
అధికార వైసీపీకి కార్యకర్తల్లా పనిచేస్తున్న నెల్లూరు రూరల్, రాజమండ్రి సిటీ డీఎస్పీలపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. వీటితో పాటు ఓటరు స్లిప్ పంపిణీ వ్యవహారంపై రిటర్నింగ్ అధికారులకు సరైన గైడ్ లైన్స్ ఇవ్వాలని వర్ల రామయ్య ఈసీని కోరారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సరైన రీతిలో జరిగేలా ఎన్నికల కమిషన్ స్ట్రీమ్ లైన్ చేయాలని అభ్యర్థించారు. మహారాష్ట్రలో ఎన్నికల ఎన్నికల విధుల్లో ఉన్న మన రాష్ట్ర ప్రత్యేక దళాలకు చెందిన 900 మంది ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని వర్ల కోరారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.


**వైసీపీ కార్యకర్తల్లా డీఎస్పీలు...**

నెల్లూరు రూరల్ డీఎస్పీ వీరాంజనేయ రెడ్డి వైసీపీ కార్యకర్తలా పని చేస్తున్నారు. సీఎంవోలో ఓఎస్డీగా పని చేస్తున్న నీలకంఠరెడ్డికి బంధువు అవడంతో నెల్లూరు రూరల్ విధులను మరిచి పై అధికారులను కూడా లెక్క చేయకుండా ఇష్టను సారంగా వ్యవహరిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు అంటే అతని ఏహ్యభావం. వైసీపీ అభ్యర్థులకు లబ్ధి చేకూర్చాలని తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను అడుగడుగునా అడ్డుకుంటున్నారు. వైసీపీ జెండాలు పట్టుకుని ప్రచారాలు చేసుకుంటున్నా ప్రశ్నించకుండా తెలుగుదేశం పార్టీ జెండా పట్టుకొనే ఎవరైనా కనపడితే ఆ జెండా ఎక్కడ కొన్నారు, బిల్లు చూపించడని కార్యకర్తలను వేధిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నారాయణ ఎలా గెలుస్తాడో నేను చూస్తానంటూ బహిరంగంగా చాలెంజ్ చేస్తున్నారు. ఇతని అరాచకాలపై గతంలో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాం. ఇంకా చర్యలు తీసుకులేదు. మరోసారి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాం. నెల్లూరు రూరల్‌లో వీరాంజనేయరెడ్డి డీఎస్పీగా ఉంటే ఎన్నికలు ప్రశాంతంగా జరగవు. ఎన్నికల విధుల్లో అతను ఉండకుండా దూరం పెట్టేలా ఈసీకి ఫిర్యాదు చేశామని చెప్పారు. ఎన్నికల్లో వైసీపీకి లబ్ధి చేకూర్చుతాడని రాజమండ్రి సిటీ డీఎస్పీగా విజయ్‌పాల్‌ను వైసీపీ ప్రభుత్వం తీసుకువెళ్లింది. అందుకు కృతజ్ఞతగా వైసీపీ మాత్రమే విజయ్‌పాల్ పని చేస్తూ అడుగడుగునా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఇబ్బందులు పెడుతున్నారు. అక్రమ కేసులు పెట్టి బ్కెండోవర్‌లంటూ టీడీపీ యాక్టివ్ నాయకులను ఇబ్బందులు పెడుతున్నారు.

టీడీపీ తరపున ఏజెంట్లుగా కూర్చోకుండా క్రిమినల్ కేసులు బనాయిస్తానని టీడీపీ నాయకులను బెదిరిస్తున్నారు. ఇంత దారుణంగా వైసీపీ కార్యకర్తలా చెలాయిస్తున్న డీఎస్పీ విజయ్ పాల్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ఓటరు స్లిప్ పంపిణీ వ్యవహారంపై ఆర్వోలకు సరైన డ్కెరెక్షన్ ఇవ్వాలి**

ఓటు హక్కు వినియోగించుకోవడానికి పోలింగ్ తేదీకి ముందు ఓటర్లకు ఓటర్ స్లిప్‌లను ఇంటింటికి వెళ్లి ఇస్తారు. ఏ ఓటరు కనుక ఇంట్లో అందుబాటులో లేకపోతే అతని ఇంట్లోని కుటుంబసభ్యులకు ఓటరు స్లిప్‌ను ఇచ్చి వెళతారు. ఓటరు



అందుబాటులో లేకపోతే ఇంట్లోని వేరొక ఓటరుకు ఇవ్వకుండా వెనక్కి వెళ్లిపోతున్నారు. స్లిప్ లేని ఓటరు పోలింగ్‌కు వచ్చేటప్పుడు తప్పకుండా రెండు ఐడీ ప్రూఫ్‌లను తీసుకురావాలని చెబుతున్నారు. ఇటువంటి నిబంధన ఎన్నికల నియమావళిలో అసలు లేదు. ఇలా ఎన్నికల నియమావళికి విరుద్ధంగా కొంతమంది ఆర్వోలు ప్రవర్తిస్తున్నారు. దీనిపై ఆర్వోలకు ఒక డ్కెరెక్షన్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.

**పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియపై ఎన్నికల కమిషన్ స్ట్రీమ్ ల్కెన్ చేయాలి**

పోస్టల్ బ్యాలెట్ వ్యవహారంలో ఇప్పటివరకు ఒక క్లారిటీ రాలేదు. పనిచేసే చోటనే ఓటు హక్కు వినియోగించుకోవడానికి ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించింది. కానీ కొంతమంది ఆర్వోలు దీనిని పట్టించుకోవడం లేదు. సొంత నియోజకవర్గంలో కాకుండా ఇతర నియోజకవర్గాల్లో పని చేస్తున్న ప్రభుత్వం ఉద్యోగులకు పని చేసే చోటే పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించకుండా వారి సొంత నియోజక వర్గాలకు వెళ్లి ఓటు వేసుకోవాలని కొంతమంది ఆర్వోలు చెబుతున్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సరైన రీతిలో జరిగేలా ఎన్నికల కిమషన్ స్ట్రీమ్ ల్కెన్ చేయాలి. అవసరమైతే ఒకటి, రెండు రోజులు నమోదు కార్యక్రమాన్ని పొడిగించాలని ఈసీకి విజ్ఞప్తి చేసినట్లు వివరించారు.

**మహారాష్ట్రలో ఉన్న 900 మందికి ఓటు హక్కు కల్పించాలి**

ఓటు అనేది ప్రతీ భారతీయ పౌరుడి హక్కు. మన రాష్ట్రానికి చెందిన ప్రత్యేక సాయుధ దళాలు (సుమారు 900 మంది) మహారాష్ట్రలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా వాళ్లు ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించాలని ఇదివరకే మేము కోరాం. కానీ ఇప్పటివరకు దీనిపై ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పలేదు. వారు ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవకాశం కల్పించాలని కోరినట్లు చెప్పారు.

**అవినీతిపరులను అంతమొందించాలి**

అవినీతి సొమ్మును ఖర్చు పెట్టి వ్యవస్థలను మ్యానేజ్ చేయాలనుకోవడం సరైనది కాదు. ల్యాండ్, శాండ్, మైన్, వైను ద్వారా దోచుకున్న డబ్బును అధికారం నిలబెట్టుకోవడం కోసం ఖర్చు చేస్తున్నారు. ఇటువంటి అవినీతిపరుల పట్ల జాగ్రత్త వహించి మీ యొక్క పవిత్ర ఓటును రాష్ట్రాభివృద్ధికి పనిచేసే ఎన్డీఏ అభ్యర్థులకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

# కూటమి నేతల రాకతో జోష్

- టీడీపీ నాయకుడు అబ్దుల్ అజీజ్

**నెల్లూరు, మహానాడు:**
నెల్లూరు టీడీపీ కార్యాలయంలో శుక్రవారం విలేఖరుల సమావేశంలో టీడీపీ నాయకుడు అబ్దుల్ అజీజ్ మాట్లాడారు. మూడు పార్టీల కలయికతో ఆంధ్ర రాష్ట్ర ప్రజల్లో ఆశ చిగురించింది. చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం, జగన్మోహన్ రెడ్డి ఇంటికి వెళ్లడం ఖాయమన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ నెల్లూరు పర్యటన కూటమి శ్రేణుల్లో జోష్ నింపిందని వివరించారు. ఈ సమావేశంలో



కోటం రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, సుందరరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లిలో కన్నా ఫణీంద్ర ప్రచారం

- ఘనస్వాగతం పలికిన కూటమి శ్రేణులు

**సత్తెనపల్లి, మహానాడు:**
సత్తెనపల్లి పట్టణం 30వ వార్డులో శుక్రవారం సత్తెనపల్లి నియోజకవర్గ యువ నాయకుడు కన్నా ఫణీంద్ర ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఆయనకు పట్టణ కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. వార్డు లో ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచి ఎన్నికల మేనిఫెస్టో గురించి వివరించారు. ఈ సందర్భంగా ఫణీంద్ర మాట్లాడుతూ మహాశక్తి పేరుతో తల్లికి వందనం పథకం ద్వారా రూ.15 వేలు బిడ్డలను చదివించేందుకు ఇస్తామన్నారు. ఆడపడుచులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం, రైతులకు ఏడాదికి రూ.20,000 ఆర్థిక సాయం, 20 లక్షల ఉద్యోగాలు, ఇంటింటికి ఉచితంగా రక్షిత తాగునీరు వంటి



సంక్షేమ కార్యక్రమాలు మేనిఫెస్టోలో భాగంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని వివరించారు. ఈ ప్రచారంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి విధ్వంస పాలనకు చరమగీతం

- సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, మహానాడు:**
నకరికల్లు మండలం నకరికల్లు అడ్డరోడ్డు, చల్లగుండ్ల గ్రామాలలో శుక్రవారం టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగన్‌రెడ్డి విధ్వంస పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. ఇచ్చిన మాట తప్పితే ఓటు వేయొద్దని చెప్పిన జగన్ మద్యం నిషేధం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ప్రత్యేక హెూదా, పోలవరం, 23 వేల పోస్టులతో మెగా డీఎస్సీ అంటూ మాట తప్పారని విమర్శించారు. జగన్ రెడ్డికి కౌంట్‌డౌన్ మొదల్కెం దన్నారు. ఎన్నికల తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కనుమరుగు కానుందని అన్నారు. ఒక ప్రాజెక్టు కూడా పూర్తి చేయకుండా రైతులను సాగునీటికి ఇబ్బందులకు గురిచేశాడని ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా కొత్త కొత్త పన్నులు వేసి ధరలు పెంచి ప్రజల రక్తాన్ని జలగలా పీల్చేచేస్తున్నాడని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రామవరంలో జ్యోతుల నెహ్రూ విస్తృత ప్రచారం

**జగ్గంపేట, మహానాడు:**
జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు అడబాల వెంకటేశ్వర ఆధ్వర్యంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జ్యోతుల నెహ్రూ చ్కెతన్య రథంపై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడుగడుగునా జననీరాజనాలతో మహిళల మంగళహారతులతో గ్రామం అంతా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కూటమి వస్తే మహిళలకు సూపర్ సిక్స్ పథకాలు, వృద్ధులకు 4000 పెన్షన్, దివ్యాంగులకు 6000 పెన్షన్, రైతులకు కౌలు రైతులకు సంవత్సరానికి 20 వేల రూపాయలు, నిరుద్యోగ భృతి 3000 రూపాయలు వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతాయని వివరించారు. ఈ రాష్ట్రంలో అమరావతి రాజధానిగా పరిశ్రమలు, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు నడిపించే సత్తా సామర్థ్యం



చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌కు మాత్రమే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వివేకా హంతకుడి వైపు ఎందుకు ఉన్నారు?

- కడప ప్రజలకు సమాధానం చెప్పు జగన్
- మైదుకూరు బహిరంగ సభలో వై.ఎస్.షర్మిలారెడ్డి

**మైదుకూరు, మహానాడు**
ఎన్నికల ప్రచారంలో భాగంగా కడప జిల్లా మైదుకూరులో శుక్రవారం జరిగిన భారీ బహిరంగ సభలో వై.ఎస్.షర్మిలారెడ్డి పాల్గొన్నారు. ఆమెతో పాటు సునీతారెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమం త్రి పదవి అడ్డుపెట్టి మరీ అవినాష్ రెడ్డిని కాపాడుతున్నారని అన్నారు. సొంత బాబాయిని చంపించిన హంత కుల వెనుక ఎందుకు ఉన్నారు. కడప ప్రజలకు జగన్ సమాధానం చెప్పాలని కోరారు. ప్రజా కోర్టులోనే న్యాయం కోసం పోరాడుతున్నా. జగన్‌కు పాలన చేతకాలేదు.. తెలిసిందల్లా హత్యా రాజకీయాలేనని విమ ర్శించారు. పంచడానికి నా దగ్గర అవినీతి డబ్బు లేదు..ప్రేమ, ఆప్యాయత ఉంది. మైదుకూరు వైసీపీ అభ్యర్థి ఎర్రచందనం స్మగ్లర్ అంట. మొత్తం మట్టి మాఫియా, ఇసుక మాఫియా..ప్రభుత్వ భూములు మొత్తం దోచేశా డట...ఆయన అవసరమా అని ప్రశ్నించారు. రాజోలి జలాశయం.. వైఎస్ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టు... పూర్తయి ఉంటే లక్ష ఎకరాలకు సాగునీరు వచ్చేది. కుందూనది నీళ్లను తెలుగు గంగకు పారిస్తా అన్నారట. జగన్ సిఎం అయ్యాక మళ్లీ ఒకసారి శంకుస్థాపన చేశారు తప్పితే తట్టెడు మట్టి



తీయలేదు. హామీలు ఇచ్చి మోసం చేసే ఇలాంటి వాళ్లు మనకు అవసరమా? అని ప్రశ్నించారు. న్యాయానికి, అన్యాయానికి జరుగున్న యుద్ధంలో కడప ప్రజలు ఎటువైపు ఉంటారో తేల్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**వైఎస్ ఫొటో పెట్టుకునే హక్కు లేదు: సునీతారెడ్డి**

జగన్‌కు వైఎస్ ఫొటో పెట్టుకునే హక్కు లేదు... షర్మిలకు మాత్రమే ఉందని వివేకా కుమార్తె సునీతారెడ్డి అన్నా రు. ఆమె నిజమైన వైఎస్ వారసురాలని, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. షర్మిల గెలిస్తే వివేకాకు నిజమైన నివాళి అన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 04, మే 2024





# లోకేష్ విత్ యూత్

## నంద్యాల యువగళం సభలో యువత ప్రశ్నలు - నారా లోకేష్ సమాధానాలు

**షేక్ నిజాం,యాంకర్**

మైనార్టీలపై వైసీపీకి ఎక్కడలేని ప్రేమ వచ్చింది. 4 శాతం రిజర్వేషన్లపై రాజకీయం చేస్తున్నారు. ఇవన్నీ చూస్తుంటే మీకు ఏమనిపిస్తోంది?

నారా లోకేష్- మైనార్టీల్లో పేదరికం ఎక్కువగా ఉంది. కుల, మతాలకు అతీతంగా తెలుగువారు ఎక్కడున్నా నెం.1గా ఉండాలనేది మా లక్ష్యం. అన్న ఎన్టీఆర్ దేశంలోనే తొలిసారిగా మైనార్టీ కార్పోరేషన్ ఏర్పాటుచేశారు. ఆ స్ఫూర్తితో చంద్రబాబు గారు హైదరాబాద్ లో హజ్ భవనం నిర్మించారు, హజ్ యాత్రికులకు సబ్సీడీ ఇచ్చారు. దుల్హన్, రంజాన్ తోఫా అందించారు. రంజాన్ సమయంలో మసీదులకు రంగుల కోసం నిధులు అందజేశాం. ఇవి ఎన్నికల కోసం చేసినవి కావు. ఇది చిత్తశుద్ధితో పేదరికం నిర్మూలన కోసం చేశాం. బాధ్యతతో చేశాం. ఇక్కడున్న ఎంపీ గారిని నేను ప్రశ్నిస్తున్నా.. సీఏఏకు పార్లమెంట్ లో మద్దతు ఇచ్చింది వైకాపా ఎంపీలు. విజయసాయిరెడ్డి సీఏఏకు మద్దతుగా రాజ్యసభలో మాట్లాడారు. నేడు తెల్లకాగితాల దుష్ప్రచారం చేస్తున్నారు. నిజం గడపదాటేలోగా అబద్ధం ప్రపంచం చుట్టివస్తుంది. నెల రోజులు ఓపిక పట్టండి. సీఏఏ వల్ల మైనార్టీలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. మీకు అన్ని విధాల అండగా ఉంటాం.

**యువతి: వైకాపా వేధింపుల వల్ల అబ్దుల్ సలాం గారి కుటుంబం ఆత్మహత్య చేసుకోవడంపై మైనార్టీలు చాలా బాధపడ్డారు. అలాంటి నేరాలను ఎలా అదుపుచేస్తారు?**

నారా లోకేష్- చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గురజాల నియోజకవర్గంలో మైనార్టీ బాలికపై అత్యాచారం జరిగితే చంద్రబాబు గారు పోలీసులను వెంటనే అప్రమత్తం చేశారు. ఎన్ని పోలీసు బలగాల కావాలో తీసుకోమన్నారు. దీంతో 24 గంటల్లో నిందితుడు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి. చంద్రబాబు అంటే రౌడీలకు, స్మగ్లర్లకు భయం. ఇస్లాంలో ఆత్మహత్య మహాపాపం. అబ్దుల్ సలాం కుటుంబంతో సహా ఆత్మహత్యకు కారణం వైకాపా నాయకుల వేధింపులే. పలమనేరులో మిస్బా అనే విద్యార్థి ఆత్మహత్యకు వైకాపా నేతలే కారణం. ఇప్పటికీ ఆ కుటుంబానికి న్యాయం జరగలేదు. నిందితులపై కేసు కూడా పెట్టలేదు. నెలరోజులు ఓపిక పట్టండి. చంద్రబాబు-పవనన్న ప్రభుత్వం రాబోతోంది. విచారణ చేసి నిందితులకు శిక్ష పడే వరకు వదిలిపెట్టం.

**షేక్ నిజాం, యాంకర్: వైకాపా ప్రభుత్వంలో ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారు. వంద మందికి పైగా మైనార్టీలు దౌర్జన్యాలకు, అత్యాచారాలకు గురయ్యారు. దీనిపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారు?**

నారా లోకేష్- వైసీపీ ప్రభుత్వంలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలపై దాడులు పెరిగాయి. అమర్ నాథ్ గౌడ్ అనే విద్యార్థి తన అక్కను వేధిస్తున్నారని ప్రశ్నించినందుకు పెట్రోల్ పోసి తగులబెట్టారు. నిందితులపై చర్యలు తీసుకునే బాధ్యత మాది.

**యువకుడు : రాయలసీమ నుంచి అనేక మంది ముఖ్యమంత్రులు అయ్యారు. అయినా రాయలసీమ అంటే కరువు అనే గుర్తుకువస్తుంది. దీనిపై ఏం చర్యలు తీసుకుంటారు?**

తెలుగుగంగ తీసుకువచ్చింది తెలుగుదేశం పార్టీ. హంద్రీనీవా 90శాతం పూర్తిచేసింది, 90శాతం సబ్సీడీపై డ్రిప్ పరికరాలు ఇచ్చింది, హార్టికల్చర్ ను రాయలసీమలో పెద్దఎత్తున ప్రోత్సహించింది తెలుగుదేశం పార్టీ. అనంతకు కియా పరిశ్రమను తీసుకువచ్చింది చంద్రబాబు. షామీని రాయలసీమకు తీసుకువచ్చింది చంద్రబాబు. కర్నూలు పార్లమెంట్ చాలా వెనుకబడి ఉంది. రెండు సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తే కర్నూలు సస్యశ్యామలం అవుతుంది. మేం వచ్చిన తర్వాత వాటిని యుద్ధప్రాతిపదికిన పూర్తిచేస్తాం. మిషన్ రాయలసీమలో భాగంగా నేను అనేక హామీలు ఇచ్చా. ఆటోమోటివ్ హబ్ గా, ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్టర్ క్లస్టర్ గా హార్టికల్చర్ హబ్ గా, స్పోర్ట్స్ హబ్ గా, డిఫెన్స్ హబ్ గా రాయలసీమను తీర్చిదిద్దుతాం.

**యువత: మధ్య తరగతి కుటుంబం బతకాలంటే చాలా కష్టమైంది. అన్ని ధరలు పెరిగాయి. కరెంట్ బిల్లు పెరిగిపోయింది. మీరు ఎలా నియంత్రిస్తారు.**

నారా లోకేష్ - జగన్ రెడ్డి అప్పుల అప్పారావు. జగన్ రెడ్డి వద్ద రెడ్ బటన్, బునుగు బటన్ ఉంటుంది. బునుగు బటన్ నొక్కి అకౌంట్ లో రూ.10వేసి, రెడ్ బటన్ తో వంద లాక్కుంటున్నారు. కరెంట్ ఛార్జీలు 9సార్లు పెంచారు, ఆర్టీసీ ఛార్జీలు 3 సార్లు పెంచారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచారు. చెత్తపై పన్ను వేశారు. చివరకు క్వార్టర్ ధరలు పెంచారు. బటన్ నొక్కడమే కాదు... అభివృద్ధి చేయాలి. ఒక్క పరిశ్రమ తీసుకురాలేదు. పన్నుల భారం తగ్గించాలి. చెత్త పన్ను మేం తీసివేస్తాం. ఇంటి పన్ను తగ్గిస్తాం. పద్ధతి ప్రకారం పెట్రోల్, డీజిల్ పై వేసిన పన్నులు కూడా తగ్గిస్తాం. మన ప్రాంతానికి పెట్టుబడులు తీసుకువచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. గతంలో మెగా సీడ్ పార్క్, జైన్ ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకువచ్చా. జగన్ రెడ్డి చేతగానితనం వల్ల అవి వెళ్లిపోయాయి. కేవలం సంక్షేమం ఒక్కటే కాదు.. పేదరికం నుంచి బయటకు తీసుకురావాలంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి.

**యువతి: మహిళలకు రాత్రిపూట కూడా బస్ సౌకర్యం కల్పించాలి.**

నారా లోకేష్ - ముందు మహిళలకు భద్రత కల్పించాలి. ప్రభుత్వంలో ఉన్న మహిళా మంత్రి జబర్దస్త్ ఆంటీ రోజా నాకు చీరలు, గాజులు పెడతామని చెప్పారు. మహిళలను కించపరిచే విధంగా మాట్లాడారు. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు. దీనికి ఫుల్ స్టాప్ పెట్టాలి. మేం వచ్చిన తర్వాత మార్పులు తీసుకువస్తాం.

**యువతి: మీ ఇన్ స్పిరేషన్ ఎవరు?**

నారా లోకేష్- నా ఇన్ స్పిరేషన్ మొదట వాజ్ పేయి గారు. రెండో వ్యక్తి అన్న ఎన్టీఆర్ గారు, మూడో వ్యక్తి చంద్రబాబునాయుడు గారు, నాలుగో వ్యక్తి సింగపూర్ ను మత్స్యకార గ్రామం నుంచి ను పైనాన్షియల్ హబ్ గా చేసిన వ్యక్తి లీక్వా న్యూర్. పేదరికం లేని దేశంగా తీర్చిదిద్దారు.

**రాధిక: మాకు ఫీజు రీయింబర్స్ మెంట్ కావాలి.**

నారా లోకేష్- విద్యాదీవెన, వసతి దీవెన తీసుకువచ్చి ఇబ్బందులు పెడుతున్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలతో సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. పాత ఫీజు రీయింబర్స్ మెంట్ విధానం అమలుచేస్తాం. చదువుకు మా కుటుంబం ప్రాధాన్యత ఇస్తుంది. స్కూల్, పీజీ ఫీజు రీయింబర్స్ మెంట్, విదేశీ విద్య పథకాలను మేం మళ్లీ తీసుకువస్తాం. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

**యువకుడు: నంద్యాల ఉపఎన్నికలు జరిగినప్పుడు చంద్రబాబు గారు అనేక హామీలు ఇచ్చారు. మీరు వచ్చిన తర్వాత అవి పూర్తిచేస్తారా? నంద్యాలలో అభివృద్ధి పేరుతో ఇళ్లు కూల్చిసిన వారికి న్యాయం చేయాలి.**

నారా లోకేష్ - నంద్యాలలో పసుపు జెండా ఎగరేస్తే ఆగిపోయిన పనులు పూర్తిచేసే బాధ్యత మేం తీసుకుంటాం. సండే ఎమ్మెల్యేకు బైబై చెప్పండి. శాశ్వతంగా హాలిడే ఇవ్వండి. ఆనాడు గ్రాడ్యుయేట్ ఎన్నికలు జరిగితే.. మాకు సండే ఎమ్మెల్యే వద్దని రాశారు. మేం వచ్చిన తర్వాత ఆగిపోయిన పనులు పూర్తిచేస్తాం. ఇళ్లు కోల్పోయిన వారికి న్యాయం చేసే బాధ్యత మాది.

**షేక్ నిజాం, యాంకర్: పాతబస్తీలో అల్లర్లు ఎక్కువగా జరిగేప్పుడు చంద్రబాబు గారు కమిటీ వేసి మైనార్టీలకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందజేశారు.**

నారా లోకేష్- ఆనాడు హైదరాబాద్ లో శాంతిభద్రతలు రక్షించాం కాబట్టే 15 లక్షల మంది ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఫార్మాసిటీ, బయోటెక్ పార్క్ ఉంది. దీనికి కారణం శాంతిభద్రతలను పరిరక్షించడమే. ఏపీలో శాంతిభద్రతలు దారితప్పాయి. మేం వచ్చిన తర్వాత దారిలో పెడతాం. మైనార్టీల్లో పేదరికానికి కారణం చదువు మధ్యలో నిలిపివేయడమే. వారు పై చదువులు చదవాలి. ఆ విధంగా చర్యలు తీసుకుంటాం.

**షేక్ నిజాం, యాంకర్: సీఏఏ,ఎన్ఆర్సీకి మద్దతిచ్చిన వైకాపా ఎంపీలు మళ్లీ టీడీపీపై నిందలు వేస్తున్నారు. దీనిని ఎందుకు తిప్పికొట్టలేకపోతున్నారు?**

నారా లోకేష్- టీడీపీ హయాంలోనే మైనార్టీ సోదరులు అభివృద్ధి చెందారు. ముస్లీం సోదరులను లోక్ సభకు, రాజ్యసభకరు పంపాం. కౌన్సిల్ ఛైర్మన్ గా ముస్లీం మైనార్టీలను ప్రోత్సహించింది తెలుగుదేశం. రాజకీయంగా మైనార్టీలకు అవకాశం కల్పించింది టీడీపీ. ముందుముందు అనేక సంక్షేమ కార్యక్రమాలు మైనార్టీలకు అందిస్తాం.

**యువతి: నారా లోకేష్ - ఫార్మసీ సెక్టార్ చాలా ముఖ్యం. ఈ ఐదేళ్లలో ఈ రంగంలో ఎక్కడా ఉద్యోగాలు రాలేదు. మీరు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అంటున్నారు. ఇందులో ఫార్మా రంగంలో ఎన్ని ఉద్యోగాలు కల్పిస్తారు?**

నారా లోకేష్- అన్ని రంగాల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. ప్రైవేటు, ప్రభుత్వ పరంగా ఉద్యోగాలు కల్పిస్తాం. స్వయం ఉపాధి ద్వారా కూడా ఉద్యోగాలు కల్పిస్తాం.

**షేక్ నిజాం, యాంకర్: 2014 మేనిఫెస్టోలో చంద్రబాబు, పవన్, మోడీ ఫోటోలు ఉన్నాయి. ఇప్పటి మేనిఫెస్టోలో మోడీ ఫోటో ఎందుకు లేదు?**

నారా లోకేష్- అది బీజేపీ సిద్ధాంత పరంగా నిర్ణయం తీసుకుంది. కేంద్రంలో సింగిల్ మేనిఫెస్టో విడుదల చేశారు. ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో వారి సొంత మేనిఫెస్టో ఇవ్వాలనుకుంటే మోడీ గారి ఫోటో లేకుండా ఇవ్వాలని వారు నిర్ణయం తీసుకున్నారు. దీనిని కూడా రాజకీయం చేస్తున్నారు. ఇచ్చిన ప్రతి హామీ మేం నిలబెట్టుకుంటాం.

**షేక్ నిజాం, యాంకర్: సూపర్ సిక్స్ హామీలు బాగున్నాయి. మేనిఫెస్టో రూపకల్పనలో మీ భాగస్వామ్యం ఉందా?**

నారా లోకేష్ - యువగళం ద్వారా 3132 కి.మీ పాదయాత్ర చేశా. ప్రజల కష్టాలు నేరుగా తెలుసుకున్నా. అవి తెలుసు కున్న తర్వాత చంద్రబాబునాయుడు, పవనన్నతో చర్చించి బాబు-సూపర్ 6 హామీలు రూపొందించాం. ఆ మేనిఫెస్టో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, వారి కష్టాలు, కన్నీరు నుంచి ఆ మేనిఫెస్టో రూపొందించడం జరిగింది. హామీలను అమలు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది.

**యువతి: ఫార్మ్ డీ స్టూడెంట్ను నేను. ఇది కొత్త కోర్సు. ఏదైనా ఆసుపత్రికి వెళితే మాకు మినిమమ్ రెస్పెక్ట్ లేదు. గ్రాడ్యుయేషన్ తర్వాత మాకు ఏమైనా ఉద్యోగాలు ఉంటాయా?**

నారా లోకేష్- ఎకోసిస్టమ్ ద్వారా ఆటోమేటిక్గా ఉద్యోగాలు వస్తాయి. ఫార్మ్ డీ విషయంలో పరిశీలించిన తర్వాత స్పందిస్తా.

**నిఖిల్: నేను ఎంబీయే పూర్తిచేశాను. అమెరికాకు సిలికాన్ వ్యాలీ ఎలానో దేశానికి బెంగళూరు అలా తయారైంది. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏపీలో కూడా అలాంటి సిటీ గుర్తుకువచ్చే విధంగా చేయగలరా?**

నారా లోకేష్ - ఏపీ అంటే కియా గుర్తుకువస్తుంది. ఏనాడైనా ఊహించామా? చంద్రబాబునాయుడు గారు ఒక్కో జిల్లాకో ఒక్కో ప్రాధాన్యత ఇచ్చారు. ఎకో సిస్టమ్ తీసుకువచ్చి ఉద్యోగాలు కల్పించారు. చిత్తూరు, అనంత, కర్నూలులో చేశాం. ఇంకా చేయాల్సింది ఉంది. పోర్టులు, ఫిషరీస్, డిఫెన్స్ తీసుకురావచ్చు. ఆ విధానం మళ్లీ తీసుకువస్తాం.

**షేక్ నిజాం, యాంకర్: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అంటున్నారు. మరోవైపు టౌన్ సర్వీసులు లేవు. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు?**

నారా లోకేష్- దామాషా ప్రకారం పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ ను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. రూట్స్

**షేక్ నిజాం, యాంకర్: ఐటీగా ఏం నగరాన్ని ఎంచుకుంటారు?**

నారా లోకేష్- విశాఖలో ఐటీ పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం.

**యువతి: నంద్యాలలో సీడ్ పార్క్ను చంద్రబాబు ఘనంగా ప్రారంభించారు. వైసీపీ రాగానే నిలిచిపోయింది. మీ ప్రభుత్వంలో ఎలాంటి పనులు చేస్తారు?**

నారా లోకేష్- నంద్యాల పట్టణంలో ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేస్తాం. ఆగిపోయిన జైన్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, మెగా సీడ్ పార్క్, అబ్దుల్ హక్ యూనివర్సిటీ, ఉర్దూ యూనివర్సిటీ పనులు పూర్తిచేస్తాం.

**యువకుడు: మీ ప్రభుత్వం వస్తే వాలంటీర్లను తీసేస్తామంటున్నారు. వారి జీతాలు పెంచాలి.**

నారా లోకేష్- వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తాం. వారి జీతాలను రూ.10వేలకు పెంచుతాం. వారిని ప్రజాప్రతినిధులతో అనుసంధానిస్తాం. అప్పుడే మెరుగైన సంక్షేమ పథకాలు అందించగలం.

**యువతి: ఉద్యోగం కోసం హైదరాబాద్, బెంగళూరు వెళ్లాల్సిన పరిస్థితి. వైనాట్ ఏపీ?**

నారా లోకేష్- వైనాట్ ఏపీ అని మీరు అంటున్నారు.. మేలుకో ఆంధ్రుడా అని మేం అంటున్నాం. ఎన్నాళ్లు కులం, మతం పేరుతో ఓట్లేస్తాం. ఒక్క అవకాశం పేరుతో జగన్ రెడ్డి అంతా నాశనం చేశారు. కోడిగుడ్డు మంత్రి వల్ల హెచ్ ఎస్ బీసీ పొరుగున తెలంగాణ రాష్ట్రానికి వెళ్లిపోయింది. ఫస్ట్ టైం ఓటర్లు.. ఎవరైతే మీకు ఉద్యోగ, ఉపాధి కల్పిస్తారో, మీ భవిష్యత్ గురించి ఆలోచిస్తారో, పరిశ్రమలు తీసుకువస్తారో వారిని గెలిపించాలి.

**యువతి : ఆదోనిలో అన్న క్యాంటీన్ ద్వారా రైతులకు రూ.5కే భోజనం పెట్టారు. తిరిగి అన్న క్యాంటీన్లను తీసుకువస్తారా?**

నారా లోకేష్- మూసేసిన అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభిస్తాం. మూడు పూట్లా భోజనం పెడతాం. మేనిఫెస్టోలో కూడా ఈ హామీని పొందుపర్చడం జరిగింది.

**యువతి : అమ్మాయిలకు రక్షణ లేకుండా పోతోంది. ఎక్కడో చోట అత్యాచారం జరుగుతోంది. దిశా యాప్ వల్ల ఉపయోగం లేదు.**

నారా లోకేష్- అధికారంలో ఉన్న వారే మహిళలను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. అసెంబ్లీలో మా తల్లి గారిని అవమానిస్తే జగన్ రెడ్డి ప్రోత్సహించారు. చంద్రబాబు గారంటే రౌడీలకు భయం. చట్టాలు అందరికీ సమానంగా అమలు చేసేవారు. ఈ ప్రభుత్వంలో చట్టం కొందరికి చుట్టం అయింది. కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులమ్ రీవ్యాంప్ చేయాలి. మహిళలను గౌరవించే విధంగా విద్యావ్యవస్థలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉంది.

**షేక్ నిజాం, యాంకర్: డబుల్ బెడ్ రూం ఇళ్లు లక్ష కట్టినా ఇప్పటికీ పొందని వాళ్లు ఉన్నారు. దీనికోసం ఏం చేస్తారు?**

నారా లోకేష్- గతంలో టిడ్కో ఇళ్లను నాణ్యతలో రాజీపడకుండా నిర్మించాం. ఆయా టిడ్కో కాలనీల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు కృషిచేశాం. వచ్చే ప్రభుత్వం వీటన్నింటిని ముందుకు తీసుకెళ్తాం.

**యువకుడు: ముస్లీంలు అంటేనే బీజేపీ పట్ల వ్యతిరేకత ఉండేవారు. అలాంటి బీజేపీతో మీరు పొత్తు పెట్టుకున్నారు. మాకు ఎలాంటి భద్రత, భరోసా ఇస్తారు? నంద్యాలలో ముస్లీంలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలి.**

నారా లోకేష్ - టీడీపీ-బీజేపీ పొత్తు కొత్త కాదు. 2014లో పెట్టుకున్నాం. రంజాన్ తోఫా, దుల్హన్ పథకాలు తీసుకువచ్చాం. రంజాన్ సమయంలో మసీదులకు నిధులు ఇచ్చాం. టీడీపీ హయాంలో మైనార్టీలపై ఏనాడూ దాడులు జరగలేదు. మీకు అన్ని విధాల అండగా ఉంటాం. నంద్యాలలో 10వేల ఇళ్ల నిర్మాణానికి పనులు ప్రారంభిస్తే వైసీపీ వచ్చిన తర్వాత నిలిపివేశారు. భూదందాలు తప్ప సండే ఎమ్మెల్యే ఏనాడూ పట్టించుకోలేదు.

**యువకుడు: స్థానిక సంస్థల్లో పోటీకీ నేను రెండు సార్లు నామినేషన్ వేస్తే.. వైసీపీ నాయకులు అనేక ఇబ్బందులు పెట్టారు. పోటీచేసి ఉంటే నేను సర్పంచ్ లేక ఎంపీటీసీ అయ్యేవాడిని. నన్ను తిరగనివ్వకుండా నా స్వేచ్ఛను హరించారు.**

నారా లోకేష్ - యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించాలి. తెలుగుదేశం ఏనాడు వైకాపా నాయకులను ఇబ్బంది పెట్టలేదు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ జగన్మోహన్ రెడ్డిని జైల్లో పెట్టలేదు. జగన్మోహన్ రెడ్డి మాత్రం ఏ తప్పూ చేయని చంద్రబాబునాయుడును 53 రోజులు జైల్లో పెట్టారు. జైల్లో ఉన్నా, బయట ఉన్నా సింహం సింహమే. అందుకే జగన్ను వేటాడేందుకు వచ్చింది ఈ సింహం. చంద్రబాబునాయుడు జగన్మోహన్ రెడ్డిని వదిలిపెట్టరు. ఆయన చేసిన ప్రతి తప్పుకు చర్యలు మేం తీసుకుంటాం, వదిలిపెట్టం. మీ లాంటి యువకులను ఈ ప్రభుత్వం అనేక ఇబ్బందులు పెట్టింది. ఎంపీటీసీగా, సర్పంచ్ గా పోటీచేయాలనుకుంటే వారి పిల్లలపై కేసులు పెట్టారు. పాస్ పోర్టులు రాకుండా చేశారు. నెల రోజుల్లో మన ప్రభుత్వం వస్తుంది. అక్రమ కేసులు ఎత్తివేసే బాధ్యత తీసుకుంటాం.

**సద్దాం హుస్సేన్: గత ఐదేళ్లుగా జాబ్ కేలండర్ విడుదల చేస్తానని జగన్ మభ్యపెట్టి మోసం చేశారు. కోచింగ్ ల కోసం తల్లిదండ్రుల వద్దే చేయిచాచి మేం డబ్బులు అడిగే పరిస్థితి. మీరు మెగా డీఎస్సీ ప్రకటిస్తామన్నందుకు సంతోషంగా ఉంది. మీపై మాకు నమ్మకం ఉంది. 25వేల పోస్టులు భర్తీ చేస్తారని మాట ఇవ్వాలి.**

నారా లోకేష్ - డీఎస్సీ ద్వారా ఎన్ని పోస్టులు భర్తీ అనేది ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిశీలించి నిర్ణయం తీసుకుంటాం. ఐదేళ్లలో పెండింగ్ పోస్టులు భర్తీ చేస్తాం. సింగిల్ నోటిఫికేషన్ ద్వారా ప్యూన్ నుంచి గ్రూప్స్ వరకు పోస్టులు భర్తీ చేస్తాం. యూనిఫైడ్ జాబ్ కేలండర్ తీసుకువస్తాం.

**షేక్ నిజాం, యాంకర్: పారిశ్రామికవేత్తలకు మీరు ఎలాంటి భరోసా ఇస్తారు. మీ పాలసీ ఏమిటి?**

నారా లోకేష్ - చాలా మంది పారిశ్రామికవేత్తలు నన్ను కలిశారు. ప్రోత్సహకాలు ఇచ్చి పరిశ్రమలు తీసుకువస్తాం. చంద్రబాబు అనేక పరిశ్రమలను తీసుకువచ్చారు. కియాను తీసుకువచ్చింది చంద్రబాబు. పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకువస్తాం. అందుకు కావాల్సిన పాలసీ రూపొందిస్తాం.

**వైష్ణవి: అమరావతిని రాజధాని చేస్తామంటున్నారు. విశాఖలో ఐటీ అంటున్నారు. మరి కర్నూలు పరిస్థితి ఏమిటి సార్? ఓసీకి రిజర్వేషన్ లేదు. మాకు రిజర్వేషన్ కల్పిస్తారా?**

నారా లోకేష్ - కర్నూలు హార్టికల్చర్ హబ్ గా చేస్తాం. రెన్యూవబుల్ ఎనర్జీని ప్రోత్సహిస్తాం. సిమెంట్ ఫ్యాక్టరీలు తీసుకువస్తాం. మెగా సీడ్ పార్క్ ఏర్పాటుచేస్తాం, జైన్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తిచేస్తాం. లాజిస్టిక్ హబ్గా చేసే బాధ్యత తీసుకుంటాం. ఆర్థికంగా వెనుకబడిన ఓసీలకు 10శాతం రిజర్వేషన్ అమలుచేస్తే వైసీపీ రద్దు చేసింది. మేం మళ్లీ తీసుకువస్తాం. బడుగు, బలహీన వర్గాలకు ఇబ్బంది లేకుండా రిజర్వేషన్ తీసుకువస్తాం.

**పురందేశ్వరి: కోవిడ్ సమయంలో మా డాడీ చనిపోయారు. ప్రభుత్వం నుంచి మాకు ఎలాంటి సాయం అందలేదు. నేను, మా చెల్లి చదువుకునేందుకు ఇబ్బందులు పడుతున్నాం.**

నారా లోకేష్- నెల రోజులు ఓపిక పట్టండి. మిమ్మల్ని, మీ చెల్లిని చదివించే బాధ్యత తెలుగుదేశం-జనసేన తీసుకుంటుంది. ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం పూర్తిస్థాయిలో అమలుచేస్తాం.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144